www.prajavinikidi.com
RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

సంపుటి - 2 సంచిక -188 గురువారం19 సెప్టెంబర్ 2024 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి
8978701613,70306545

## వన్ నేషన్ వన్ ఎలక్షన్ ఆచరణ సాధ్యం కాదు...

- కేంద్రంపై ఖర్గే, అసదుద్దీన్ విమర్శలు
- ఒకేసారి ఎన్నికల విధానం ఆచరణీయం కాదన్న మల్లికార్జున ఖర్గే
- ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నమని వ్యాఖ్య



**న్యూఢిలీ** సెప్టెంబర్ 18, ప్రజావినికిడి: మోదీ, అమిత్ షాలకు మినహా ఎవరికీ బహుళ ఎన్నికలు సమస్య కాదన్న ఎంఐఎం చీఫ్'వన్ నేషన్ వన్ ఎలక్షన్' విధానం ఆచరణ సాధ్యంకాదంటూ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే వ్యతిరేకత వ్యక్తం చేశారు. ఇది ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నమని ఖర్గే అభివర్ణించారు. "ఇది జరగదు. ఈ విధానాన్ని ప్రజలు ఆమోదించరు" అని ఆయన అన్నారు. వచ్చే నెలలో జరగనున్న హర్యానా అసెంబ్లీ ఎన్నికలకు మేనిఫెస్టో విడుదల కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. మిగతాది 2లో...

## చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ఊతం

ఎంఎస్ఎంఈ పాలసీ-2024 ఆవిష్కరణలో సీఎం రేవంత్

- ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగు పరుస్తాం
- మహిళలు, పెట్టుబడిదారులకు ప్రోత్సాహం
- ట్రిలియన్ డాలర్ల ఎకానమీ కోసం కృషి
- స్కిల్ వర్సిటీ ద్వారా యువతకు శిక్షణ



హైదరాబాద్, సెప్టెంబర్ 18, ప్రజావినికిడి:
కాంగ్రెస్ సర్కార్ పార్టీలకతీతంగా అభివృద్ధి ఫలాలను అందజేస్తోం దని సీఎం రేవంత్ పేర్కొన్నారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ఊతమిచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం నూతన ఎంఎస్ఎంఈ పాలసీ-2024ని బుధవారం ప్రారంభించింది. మాదాపూర్ శిల్పకళా వేదికలో జరిగిన ఈ కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. 'రాష్ట్రంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగు పరిచేందుకు ఎంఎస్ఎంఈలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది.
మిగతాది 2లో...

## జమిలి ఎన్నికలకు కేంద్రం ఓకే

రామ్‌నాథ్ కోవింద్ కమిటీకి ఆమోదం
రానున్న పార్లమెంట్ సమావేశాల్లో బిల్లు





న్యూఢిలీ సెప్టెంబర్ 18, ప్రజావినికిడి:
దేశంలో జమిలి ఎన్నికలకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. దేశ వ్యాప్తంగా ఒకేసారి ఎన్నికల నిర్వహణకు సంబంధించి మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ రూపొందించిన నివేదికను కేంద్ర మంత్రివర్గం ఆమోదించింది. వచ్చే పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఈ బిల్లును ప్రవేశపెట్టే అవకాశాలున్నాయి. ప్రస్తుత ఎన్డీయే సర్కారు హయాంలోనే జమిలి ఎన్నికలు అమలుచేసి చూపుతామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఇటీవల స్పష్టంచేశారు. గతనెల స్వాతంత్య్ర దినోత్సవం రోజున ప్రధాని మోదీ ఎర్రకోట నుంచి ప్రసంగిస్తూ జమిలి ఎన్నికల గురించి ప్రస్తావించారు. దేశవ్యాప్తంగా ఏటా ఏదోఒక రాష్ట్రంలో ఎన్నికలు జరుగుతున్నాయని, వీటి ప్రభావం దేశ పురోగతిపై పడుతోందని ఆందోళన వ్యక్తంచేశారు. దీనినుంచి బయటపడాలంటే జమిలి ఎన్నికలే పరిష్కారమని అన్నారు. ఈ దిశగా అన్ని రాష్ట్రాలు ముందుకురావాలని పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో ఎన్డీఏ 3.0 సర్కారులోనే జమిలి ఎన్నికలు అమల్లోకి వస్తాయని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి.
మిగతాది 2లో...

## కేసీఆర్ ఘనతలను ఎప్పటికీ చెరిపివేయలేరు

బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

- తలసరి ఆదాయంపై ప్రధాని మోదీ ఆర్థిక సలహా మండలి నివేదిక
- గణాంకాలు ఎప్పుడూ అబద్ధం చెప్పవన్న కేటీఆర్
- తెలంగాణను కేసీఆర్ అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపారని వెల్లడి



హైదరాబాద్, సెప్టెంబర్ 18, ప్రజావినికిడి: తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఘనతలను ఎప్పటికీ చెరిపివేయలేరని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. గణాంకాలు ఎప్పుడూ అబద్ధం చెప్పవని, కేసీఆర్ ఘనతలు చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. తలసరి ఆదాయంపై ప్రధాని నరేంద్ర మోదీ ఆర్థిక సలహా మండలి నివేదిక విడుదల చేసిన నేపథ్యంలో కేటీఆర్ ఈ వ్యాఖ్యలు చేశారు.
"చెప్పాల్సిన వాళ్లే చెబుతున్నారు. బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ ఎంతటి అద్భుతమైన పురోగతి సాధించిందో చెప్పడానికి పీఎం మోదీ ఆర్థిక సలహా మండలి నివేదికే గీటురాయి. జాతీయ తలసరి ఆదాయం సగటు కంటే తెలంగాణ తలసరి ఆదాయం సగటు 94 శాతం అధికం. ఇదంతా కేవలం తొమ్మిదన్నరేళ్లలోనే సాధించాం. కేసీఆర్ తెలంగాణను అన్ని రంగాల్లోనూ అభివృద్ధికి నమూనాగా నిలిపారు" అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు. మిగతాది 2లో...

## ప్రభుత్వ ఆసుపత్రులను నాశనం చేసే కుట్రలు మానుకోవాలి

కేటీఆర్‌కు దామోదర రాజనర్సింహ హెచ్చరిక


2లో.

వైద్యం కోసం వచ్చే నిరుపేదల మనోస్థైర్యాన్ని దెబ్బతీయవద్దన్న దామోదర
బీఆర్ఎస్ కుట్రలు నమ్మవద్దన్న దామోదర రాజనర్సింహ

## చారిత్రాత్మక దేవాలయాల్లో విశిష్టత, ఆనవాళ్లకు భంగం కలగకుండా అభివృద్ధి పనులు చేపట్టాలి

- దేవదాయ ధర్మదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

రాష్ట్రంలోని చారిత్రాత్మక దేవాలయాల్లో విశిష్టత, ఆనవాళ్లకు భంగం కలగకుండా అభివృద్ధి పనులు జాగ్రత్తగా చేపట్టాలని దేవదాయ, ధర్మదాయ శాఖ మంత్రి కొండ సురేఖ అధికారులను ఆదేశించారు. బుధవారం రాష్టంలోని ప్రముఖ దైవ క్షేత్రాలైన కీసరగుట్ట రామలింగేశ్వర స్వామి ప్రగతి, వైటిడిఎ ఆధ్వర్యంలో యాదాద్రి దేవాలయ పురోగతి, భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ అభివృద్ధికి సంబంధించిన మాస్టర్ ప్లాన్, పలు దేవాలయాల్లో సౌకర్యాల కల్పనపై సెక్రటేరియట్ లోని దేవాదాయ ధర్మదాయ మంత్రిత్వ శాఖ కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్ లో మంత్రి కొండా సురేఖ దేవాదాయశాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.


2లో.

## పిల్లల భవిష్యత్ కోసం దీర్ఘకాలం పెట్టుబడి

అమల్లోకి ఎన్‌పీఎస్ వాత్సల్య పథకం
ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రారంభం



న్యూఢిలీ సెప్టెంబర్ 18, ప్రజావినికిడి:
పిల్లల కోసం బడ్జెట్‌లో ప్రకటించిన ఎన్‌పీఎస్ వాత్సల్యను కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ బుధవారం ప్రారంభించారు. పిల్లల భవిష్యత్ కోసం దీర్ఘకాలం పెట్టుబడి పెట్టాలనుకునే వారు ఈ పెన్షన్ ఖాతాను వినియోగించుకోవచ్చు. మిగతాది 2లో...

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ఊతం

(మొదటి పేజి తరువాయి)

రాష్ట్ర సంపదను పెంపొందించాలనే ఉద్దేశంతోనే ఎంఎస్ఎంఈ పాలసీ-2024 ను ఆవిష్కరించాం. కరోనా తర్వాత ప్రపంచవ్యాప్తంగా చాలా మార్పులు వచ్చాయి.చైనాతో పాటు ఇతర దేశాల్లో పెట్టుబడులు పెట్టాని వ్యాపార వేత్తలు భావిస్తున్నారు.తెలంగాణ వడ్డించిన విస్తరి లాంటిది. పెట్టుబడులకు అనుకూలమైన ప్రాంతం అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పెట్టుబడులు పెట్టేందుకు చైనా తర్వాత తెలంగాణానే బెస్ట్ ప్లేస్ అన్నారు. తెలంగాణకు మరిన్ని పెట్టుబడులు ఆకర్షించేందుకే ఎంఎస్ ఎంఈ పాలసీని తీసుకొచ్చామన్నారు. పరిశ్రమల కోసమే యంగ్ ఇండియా స్కిల్ యూని వర్సిటీని ఏర్పాటు చేస్తున్నామన్నారు. స్కిల్ యూనివర్సిటీ లో పరిశ్రమలకు ఉపయోగపడే కోర్సులు పెడతామన్నారు. తద్వారా గ్రామాల్లో ఉండే యువతకు ఉపాధి కల్పిస్తామన్నారు సీఎం రేవంత్ రెడ్డి . ప్రతియేటా లక్ష మంది ఇంజనీరు బయటకు వస్తున్నారు.. ఇంజనీర్లకు శిక్షణ ఇచ్చి పరిశ్రమలకు ఉపయోగపడేలా చేస్తామ న్నారు. దేశ ఆర్థికస్థితి దెబ్బతిన్న కాలంలో నాటి ప్రధాని పీవీ నరసింహారావు దూరదృష్టితో ఆలోచించారు. పారిశ్రామిక విధానంలో సరళీకృత విధానాలు తీసుకొచ్చి ఆర్థిక వ్యవస్థను గాడిన పెట్టారు. ప్రపంచంతో పోటీ పడేలా విధి విధానాలు రూపొందించారు. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలను ప్రోత్సహించేందుకు మంత్రి శ్రీధర్ బాబు గొప్ప ఆలోచన చేశారు. ఆయనకు నా అభినందనలు. పాలసీ డాక్యుమెంట్ లేకుండా ఏ రాష్ట్రం అభివృద్ధి సాధించదు. అందుకే తాజా పాలసీని ప్రభుత్వం తీసుకొచ్చింది. గత ప్రభుత్వ విధానాలను కొనసాగిస్తూనే... కొత్త పాలసీని ముందుకు తీసుకెళ్తాం. ప్రభుత్వం అనేది నిరంతర పక్రియ.. అభివృద్ధి విషయంలో ఎలాంటి రాజకీయాలు లేవని రేవంత స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తోంది. మంచి పనులు ఎవరు చేసినా వాటిని కొనసాగిస్తాం. రాష్ట్ర ప్రయోజనానికి విఘాతం కలిగించే అంశాలపై




చర్యలు తీసుకునే విషయంలో వెనకాడబోం. ప్రస్తుతం చదివిన చదువుకు, పారిశ్రామిక అవసరాలకు మధ్య అంతరం ఏర్పడింది. అందుకే రాష్ట్రంలోని 65 ఐటీఐలను అధునాతన టెక్నాలజీ సెంటర్లుగా మార్చాం. టాటా ఇనిస్టిట్యూట్‌తో కలిసి వాటిని రూ.2 వేల 400 కోట్లతో ఆధునీకరిస్తున్నాం. పూర్తి అధ్యయనం తరువాత యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేసాం. ఇండస్ట్రీ అవసరాలకు అనుగుణంగా నైపుణ్యం అందించేలా యువతకు శిక్షణ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. యూనివర్సిటీ నిర్వహణకు పారిశ్రామిక వేత్తల నుంచి రూ.300 కోట్ల నుంచి రూ.500 కోట్లతో కార్పస్ ఫండ్ ఏర్పాటు చేయబోతున్నాం. వీటిని యూనివర్సిటీ నిర్వహణకు ఖర్చు చేసేలా ప్రభుత్వం విధి విధానాలు ఖరారు చేసింది. ప్రభుత్వం చేస్తున్న ఈ పని రాజకీయ ప్రయోజనాల కోసం కాదు' అని సీఎం పేర్కొన్నారు. రైతన్నలు వ్యవసాయాన్ని వదలవద్దని సీఎం రేవంత్ కోరారు. కాంగ్రెస్ వచ్చాక వ్యవసాయాన్ని పండగ చేసి చూపించినట్లు చెప్పారు. 'రూ.2 లక్షల రైతు రుణమాఫీ చేసి వ్యవసాయం పండగ అని నిరూపించాం. అయినా వ్యవసాయం ద్వారా వచ్చిన ఆదాయం రైతుల కుటుంబాలకు సరిపోవడంలేదు. తెలంగాణ రైతాంగానికి ఈ వేదికగా విజ్ఞప్తి చేస్తున్నా. వ్యవసాయాన్ని వదలొద్దు.. అగ్రికల్చర్ అనేది మన కల్చర్.. వ్యవసాయం చేసే వాళ్లు వ్యవసాయం చేస్తూనే కుటుంబ సభ్యులను ఉపాధి అవకాశాలవైపు మళ్లించండి. వ్యాపారాల్లో రాణించేలా తీర్చిదిద్దండి. హైదరాబాద్‌లో ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేయబోతున్నాం. ఫ్యూచర్ సిటీలో లైఫ్ సైన్సెస్, గ్రీన్ ఫార్మా ఏర్పాటు చేస్తాం. మూసీ అంటే మురికి కూపం కాదు. మూసీని మ్యాన్ మేడ్ వండర్‌గా తీర్చిదిద్దుతాం. పారిశ్రామిక పార్కులను అభివృద్ధి చేస్తాం. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో మౌలిక వసతులతో ఎ÷-లాట్ ఫ్యాక్టరీస్ ఏర్పాటు చేస్తాం. కొత్తగా క్లస్టర్లను ఏర్పాటు చేస్తున్నాం. కేంద్రం నుంచి ఆర్థిక సాయం పొందేందుకు సాంప్రదాయ, ప్రత్యామ్నాయం మార్గాలు చూశాం. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు ఆర్థిక పురోభివృద్ధిలో ఎంతో కీలక పాత్ర పోషిస్తాయి. రాష్ట్రం నుంచి అంతర్జాతీయ స్థాయిలో ఎగుమతులు జరిగేలా అందుబాటులోకి తీసుకొచ్చాం అని తెలిపారు. రాహుల్ గాంధీ ఆలోచనలతోనే ఎంఎస్ఎంఈ నూతన పాలసీ తీసుకొచ్చాం. చాలా రాష్ట్రాల్లో ఎంఎస్ఎంఈలు మూతపడ్డాయి. ఇక్కడ ఇతర రాష్ట్రాలకు విభిన్నంగా రూపొందించారు. ఎంఎస్ఎంఈ పాలసీ రూపొందించిన శ్రీధర్ బాబుకు ధన్యవాదాలు. ఆర్థిక వ్యవస్థ పటిష్ఠత కోసం ఎంఎస్ఎఈలు కీలకం. దేశ జీడీపీకి, రాష్ట్ర జీడీపీకి ఎంఎస్ఎంఈ ఎంతో తోడ్పడుతుంది. దాదాపు రూ. 80వేల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు బహుళ జాతి కంపెనీలు ముందుకు వచ్చాయి. భారీ పరిశ్రమలకు ఎంఎస్ఎంఈల నుంచి పలు ఉత్పత్తులు ఎగుమతి అవుతాయని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడించారు.

# జమిలి ఎన్నికలకు కేంద్రం ఓకే

(మొదటి పేజి తరువాయి)

ఈ క్రమంలోనే కోవింద్ కమిటీని వేసి నివేదకి రూపొందించారు. దీనిని ఆధారంగా చేసుకుని కేంద్ర ప్రభుత్వం జమిలీ ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. వన్ నేషన్ వన్ ఎలక్షన్‌పై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలోని కమిటీ ఇచ్చిన నివేదికను కేబినెట్ బుధవారం మధ్యాహ్నం ఆమోదించింది. రానున్న శీతాకాల సమావేశాల్లో పార్లమెంటు ఉభయ సభల్లో బిల్లు ప్రవేశపెట్టనుంది. కేంద్ర సర్కార్ వన్ నేషన్ - వన్ ఎలక్షన్ ప్రతిపాదన కోసం రామ్‌నాథ్ కోవింద్ సహా 8 మంది సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేసింది. ఇందులో లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలు, స్థానిక సంస్థలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించే అవకాశాలపై కమిటీ సభ్యులతో రామ్‌నాథ్ కోవింద్ చర్చించారు. ఎన్నికలకు సంబంధించి అన్ని పార్టీల అభిప్రాయాలను, రాష్ట్రాల సవాళ్లను కమిటీ పరిశీలించింది. సుదీర్ఘ చర్చోపచర్చల అనంతరం రామ్‌నాథ్ కోవింద్ కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగా కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. జమిలీ ఎన్నికల ప్రతిపాదన 1980లో వచ్చింది. జస్టిస్ బీపీ జీవన్ రెడ్డి నేతృత్వంలోని లా కమిషన్ మే 1999లో తన 170వ నివేదికలో లోక్‌సభతోపాటు అన్ని రాష్ట్రాల శాసనసభలకు ఒకేసారి ఎన్నికలు జరగాలని అభిప్రాయపడింది. అందుకు తగినట్లే కేంద్రంలోని బీజేపీ సర్కార్ అధ్యయనానికి కమిటీ వేసి.. అన్ని వర్గాల నుంచి అభిప్రాయాలను తీసుకుంది. అంతా సానుకూలంగా తమ అభిప్రాయాలు వెల్లడించినట్లు సమాచారం. ఇకపోతే జమిలితో తరచూ ఎన్నికల నివారణతో పాటు, దేశంపై అధిక ఖర్చుల భారం తప్పనుంది.

# ప్రభుత్వ ఆసుపత్రులను నాశనం చేసే కుట్రలు మానుకోవాలి

### కేటీఆర్‌కు దామోదర రాజనర్సింహ హెచ్చరిక

హైదరాబాద్, సెప్టెంబర్ 18, ప్రజావినికిడి:

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు మంత్రి దామోదర రాజనర్సింహ హెచ్చరిక జారీ చేశారు. గవర్నమెంట్ ఆసుపత్రులను నాశనం చేసే కుట్రలు మానుకోవాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ... గాంధీ ఆసుపత్రిపై బురద జల్లడం ద్వారా అక్కడికి వైద్యం కోసం వచ్చే నిరుపేదల మనోస్థైర్యాన్ని దెబ్బతీయడం బాధాకరమన్నారు.గాంధీ, ఉస్మానియా వంటి ప్రభుత్వ ఆసుపత్రులను పదేళ్ల పాటు బీఆర్ఎస్ భ్రష్టు పట్టించిందని ఆరోపించారు. ఇప్పుడు ప్రతిపక్షంలోనూ అదే తరహా కుట్రలు సరికాదన్నారు. పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం నాశనం చేసిన వైద్య వ్యవస్థను తాము గాడిన పెడుతున్నామన్నారు. అన్ని సౌకర్యాలు కల్పించే ప్రయత్నాలు చేస్తున్నట్లు చెప్పారు. బీఆర్ఎస్ కుట్ర మాటలు నమ్మవద్దని, ధైర్యంగా ఆసుపత్రికి వచ్చి వైద్యం చేయించుకోవాలని ప్రజలకు సూచించారు.బీఆర్ఎస్ నేతలు గాంధీ ఆసుపత్రిని సర్వనాశనం చేసి కార్పోరేట్ ఆసుపత్రులకు లబ్ధి చేకూరేలా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. పేదలకు ఉపయోగపడే ప్రభుత్వ వ్యవస్థలను నాశనం చేయడం మానుకోకపోతే ప్రజలు బుద్ధి చెబుతారని కేటీఆర్‌ను హెచ్చరించారు.

# వన్ నేషన్ వన్ ఎలక్షన్ ఆచరణ సాధ్యం కాదు...

(మొదటి పేజి తరువాయి)

వన్ నేషన్ వన్ ఎలక్షన్ ప్రతిపాదినకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపిందంటూ కథనాలు వెలువడుతున్న నేపథ్యంలో ఖర్గే ఈ వ్యాఖ్యలు చేశారు. కాగా ప్రతిపాదిత ఎన్నికల విధానాన్ని కాంగ్రెస్‌తో సహా మొత్తం 15 విపక్ష పార్టీలు వ్యతిరేకిస్తున్నాయి.

### మోదీ, అమిత్ షాలకు మాత్రమే అవసరం: అసదుద్దీన్

వన్ నేషన్ వన్ ఎలక్షన్ విధానాన్ని ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ కూడా వ్యతిరేకించారు. సమస్యను సృష్టించడానికి 'వన్ నేషన్ వన్ ఎలక్షన్' ఒక మార్గమని, అందుకే ఈ విధానాన్ని తాను స్థిరంగా వ్యతిరేకిస్తున్నానని అన్నారు. రాజ్యాంగ నిర్మాణంలో ప్రాథమిక అంశాలైన ఫెడరలిజం, ప్రజాస్వామ్యాలను ఈ విధానం నాశనం చేస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. మోదీ, అమిత్ షాలకు మినహా ఎవరికీ బహుళ ఎన్నికల విధానం సమస్య కాదని అన్నారు. మునిసిపల్, స్థానిక సంస్థల ఎన్నికలలో కూడా ప్రచారం చేయాల్సిన అవసరం వారికి ఉందని, అందుకే వారికి ఏకకాల ఎన్నికలు అవసరమని ఆయన వ్యాఖ్యానించారు. దేశంలో తరచుగా, నిర్దిష్ట కాలాలలో జరిగే ఎన్నికలు ప్రజాస్వామ్యంలో జవాబుదారీతనాన్ని మెరుగుపరుస్తాయని అసదుద్దీన్ ఒవైసీ ఆశాభావం వ్యక్తం చేశారు.

# పిల్లల భవిష్యత్ కోసం దీర్ఘకాలం పెట్టుబడి

(మొదటి పేజి తరువాయి)

ఎన్‌పీఎస్ వాత్సల్య ఖాతాను ఆన్‌లైన్‌లో లేదా బ్యాంక్ శాఖను లేదా పోస్టాఫీసులో ప్రారంభించొచ్చు. ఎన్‌పీఎస్ వాత్సల్య ఖాతాలో కనీసం రూ.1000 మదుపు చేయొచ్చు. ఎన్‌పీఎస్ విత్‌డ్రాలకు సంబంధించి మార్గదర్శకాలను రూపొందిస్తున్నారు. భవిష్యత్‌లో మంచి ప్రతిఫలం అందుకోవాలనుకునేవారు ఎన్‌పీఎస్ ఖాతాను ఎంచుకోవచ్చని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. గడిచిన పదేళ్లలో 1.86 కోట్ల మంది ఎంపిక చేసుకున్నారని, వారి మదుపు విలువ రూ.13 లక్షల కోట్లుగా ఉందని పేర్కొన్నారు. ఎన్‌పీఎస్‌లో పెట్టుబడులు ఈక్విటీలో 14 శాతం, కార్పొరేట్ డెట్‌లో 9.1 శాతం, ప్రభుత్వ సెక్యూరిటీల్లో 8.8 శాతం చొప్పున ప్రతిఫలం ఇచ్చినట్లు తెలిపారు. ప్రస్తుతం ఉన్న ఎన్‌పీఎస్ ఖాతాకు వాత్సల్య అదనం. చిన్నారుల పేరు మీద ఎవరైనా ఖాతా తెరిస్తే వారికి 18 ఏళ్లు వచ్చాక సాధారణ ఖాతాగా మారుతుంది. ఐసీఐసీఐ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్ వంటి బ్యాంకులు ఎన్‌పీఎస్ వాత్సల్య పథకాన్ని ప్రారంభించాయి. పథకం ప్రారంభం సందర్భంగా ఐసీఐసీఐ బ్యాంక్ కొందరు చిన్నారుల పేరు మీద వాత్సల్య ఖాతాలను ప్రారంభించింది. తల్లిదండ్రుల నుంచి వచ్చిన ఫీడ్‌బ్యాక్ ఆధారంగా వాత్సల్య స్కీమ్‌లో ఎప్పటికప్పుడు మార్పులు చేపడతామని ఆర్థిక శాఖ కార్యదర్శి నాగరాజు మద్దిరాల ఈ సందర్భంగా తెలిపారు.

# చారిత్రాత్మక దేవాలయాల్లో విశిష్టత, ఆనవాళ్లకు భంగం కలగకుండా అభివృద్ధి పనులు చేపట్టాలి

## - దేవదాయ ధర్మదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

**వరంగల్** ,సెప్టెంబర్ 18, ప్రజావినికిడి:

రాష్ట్రంలోని చారిత్రాత్మక దేవాలయాల్లో విశిష్టత, ఆనవాళ్లుకు భంగం కలగకుండా అభివృద్ధి పనులు జాగ్రత్తగా చేపట్టాలని దేవదాయ, ధర్మదాయ శాఖ మంత్రి కొండ సురేఖ అధికారులను ఆదేశించారు. బుధవారం రాష్టంలోని ప్రముఖ దైవ క్షేత్రాలైన కీసరగుట్ట రామలింగేశ్వర స్వామి ప్రగతి, వైటిడిఎ ఆధ్వర్యంలో యాదాద్రి దేవాలయ పురోగతి, భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ అభివృద్ధికి సంబంధించిన మాస్టర్ ప్లాన్, పలు దేవాలయాల్లో సౌకర్యాల కల్పనపై సెక్రటేరియట్ లోని దేవాదాయ ధర్మదాయ మంత్రిత్వ శాఖ కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్ లో మంత్రి కొండా సురేఖ దేవాదాయశాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, కమిషనర్ హన్మంత రావు, వైటిడిఎ వైస్ చైర్మన్ కిషన్ రావు, చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ వెంకన్న గౌడ్, డిఈఈ ఐశ్వర్య, వైటిడిఎ ఎస్టేట్ ఆఫీసర్ సంతోష్, కంచి కామకోటి వేదపాఠశాల ఛైర్మన్ గోవింద హరి, కన్జర్వేషన్ ఆర్కిటెక్ట్ సూర్య నారాయణ మూర్తి తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ దేవాలయాల ప్రగతికి చేపట్టే పనులు అటవీ, దేవాదాయ, పర్యాటక, సాంస్కృతిక, ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్ తదితర శాఖల సమన్వయంతో ఎలాంటి ఆటంకాలు లేకుండా చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. దేవాదాయ శాఖ ముఖ్యకార్యదర్శి అధ్యక్షతన ఏర్పాటు చేసిన మానిటరింగ్ కమిటి నివేదిక సమర్పించిన తర్వాత, యాదగిరిగుట్ట గర్భగుడి విమాన గోపురం స్వర్ణతాపడం, వేదపాఠశాల నిర్మాణ పనులను ప్రారంభించనున్నట్లు తెలిపారు. కంచి కామకోటి పీఠం ఆధ్వర్యంలో గోవింద హరి ఛైర్మన్ గా రాయగిరిలో 20 ఎకరాల్లో 43 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో వేదపాఠశాలను నిర్మించనుట్లు మంత్రి సురేఖ ప్రకటించారు. పూర్తయిన అన్నదాన సత్రాన్ని త్వరలోనే ప్రారంభించనున్నట్లు మంతి సురేఖ తెలిపారు.

### ఇండియాలోనే అతి పొడవైన లింక్ బ్రిడ్జ్ నిర్మాణం

యాదాద్రి దేవస్థానానికి రాకపోకల నిమిత్తం ఎగ్జిట్ ఫ్లై ఓవర్ పైనే ఆధారపడిన భక్తులకు నెట్వర్క్ ఆర్చ్ బ్రిడ్జ్ (ఎంట్రీ ఫ్లై ఓవర్) తో గొప్ప ఉపశమనం లభించనున్నట్లు మంత్రి సురేఖ తెలిపారు. మెకల్లై(%ఎవఘ్శ్రీశ్రీశీఎ%) స్టీల్ తో నిర్మించనున్న 64 మీటర్ల ఈ ఫ్లై ఓవర్ ఇండియాలోనే రెండవ అతి పొడవైన బ్రిడ్జ్ కావడం తెలంగాణకు ప్రత్యేకతను తెచ్చి పెడుతుందని మంత్రి అన్నారు. 3 నెలల్లో ఈ లింకింగ్ ఫ్లై ఓవర్ నిర్మాణ పనులు పూర్తి చేసే దిశగా అధికారులు చర్యలు చేపట్టేలా మంత్రి సురేఖ దిశా నిర్దేశం చేశారు.

### ప్రణాళిక బద్ధంగా కీసరగుట్ట దేవాలయాన్ని అభివృద్ధి చేయాలి

కచ్చితమైన ప్రణాళికతో కీసరగుట్ట దేవాలయాన్ని అభివృద్ధి చేయాలని మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. సీఎం రేవంత్ రెడ్డి సూచనల ప్రకారం రామప్ప దేవాలయం స్ఫూర్తితో కీసరగుట్ట రామలింగేశ్వర స్వామి దేవస్థానం, నాట్యమండపం, పరిసరాలను తీర్చిదిద్దాలని సూచించారు. దేవాలయం చుట్టూ ఉన్న లక్ష్మీనరసింహా, ఆంజనేయ, నాగదేవతల ఆలయాలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పనులు చేపట్టాలని మంత్రి అధికారులకు సూచించారు. ప్రతిపాదనలు సిద్ధం చేసి, అభివృద్ధి పనులతో సంబంధమున్న ఆయా శాఖలకు పంపించి, ఆమోదం తీసుకోవాలన్నారు. శ్రావణమాసం, కార్తీక మాసాల్లో విశేషంగా భక్తులు స్వామివారిని దర్శించుకుంటున్నందున భక్తుల తాకిడిని తట్టుకునేలా, ఏర్పాట్లు చేయాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. దేవాలయ ప్రాశస్త్యాన్ని వివరించే పుస్తకాల ముద్రణతో, వెబ్సైట్ ను ఆధునీకరించాలని సూచించారు. దీర్ఘకాల మనగిలిగేలా, భక్తులు, పర్యాటకులను ఆకట్టుకునేలా, పర్యావరణహిత విధానాలను అనుసరిస్తూ, పటిష్టంగా నిర్మాణాలు చేపట్టాలన్నారు. శ్రీరాముడు ప్రతిష్టించినట్లుగా చెప్పబడుతున్న కీసరగుట్ట దేవాలయంలో శ్రీరాముడి విగ్రహాన్ని ప్రతిష్టించాలని సూచించారు. కులవృత్తులు, మహిళాసంఘాల సభ్యులకు దేవాదాయ శాఖ తరఫున ఉపాధి కల్పించేలా చర్యలు చేపట్టాలన్నారు. చేర్యాల నకాషీ చిత్రకళ, పోచంపల్లి చేనేత, పట్టు వస్త్రాల స్టాళ్లను ఏర్పాటు చేసే దిశగా కళాకారులను ప్రోత్సహించాలని సూచించారు. సవరణలతో కూడిన మాస్టర్ ప్లాన్ పై సమీక్ష అనంతరం ముఖ్యమంత్రికి సమర్పించి, వెంటనే పనులను ప్రారంభించనున్నట్లు మంత్రి సురేఖ స్పష్టం చేశారు. గోదావరి నదీ తీరంలోనే భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం కొలువై ఉన్నందున నదికి వరదలు వస్తే, ఆ ముంపు ప్రభావం లేకుండా పలు దశల్లో చేపట్టిన పనుల వివరాలను కన్జర్వేషన్ ఆర్కిటెక్ట్ సూర్యనారాయణ మూర్తి వివరించారు. ఈ దిశగానే అభివృద్ధి పనులు చేపట్టాల్సిందిగా మంత్రి సురేఖ అధికారులను ఆదేశించారు. గోదావరి పుష్కరాలు, మహాపుష్కరాల సమయంలో లక్షలాదిగా వచ్చే



భక్తులను దృష్టిలో పెట్టుకొని అభివృద్ధి పనులు చేపట్టాల్సిందిగా సూచించారు. యాదగిరి గుట్టతో పాటు భద్రాచలంలోనూ పూజా కార్యక్రమాలకు పూలు, తులసి వంటి పవిత్ర పత్రాలను బయట కొనుగోలు చేయకుండా, దేవాలయ భూముల్లోనే వాటి పెంపకం చేపట్టేలా ఉద్యానవన శాఖ సహకారం తీసుకోవాలన్నారు. దేవాలయ అభివృద్ధి పనులకు అవసరమైన భూ సేకరణ వివరాలను అధికారులు మంత్రికి వివరించారు. దేవాలయాన్ని ఆనుకుని ఉన్న రోడ్డు విస్తరణలో భాగంగా కుసుమ హరనాథ దేవాలయం దెబ్బతినే పరిస్థితులుంటంతో ప్రత్యామ్నాయ మార్గాలను మంత్రి సురేఖ సూచించారు. దీని చుట్టూ రిటైనింగ్ వాల్ నిర్మాణానికి, ప్రభుత్వపరంగా అవసరమైన సహకారం అందించాలన్నారు. రాముడు దక్షిణ భారతదేశంలో తిరుగాడిన ప్రాంతాల వివరాలను వివరిస్తూ, డిజిటల్ మ్యూజియం ఏర్పాటుకు అధికారులు ప్రతిపాదించగా మంత్రి సురేఖ ఆమోదం తెలిపారు. ట్రైబల్ మ్యూజియం ఏర్పాటు నిమిత్తం మంత్రి సీతక్కతో చర్చిస్తానని అన్నారు. అన్ని ప్రముఖ దేవాలయాల్లో ఆకర్షణీయమైన లైటింగ్, ఫౌంటెన్స్ ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలని సూచించారు.


### పర్యాటకశాఖ, దేవాదాయ శాఖ సంయుక్తంగా మూడు సర్క్యూట్లలో విఐపి దర్శన సదుపాయం

సీఎం రేవంత్ రెడ్డి సూచనల మేరకు పర్యాటకశాఖ, దేవాదయ శాఖ సంయుక్తంగా మూడు సర్క్యూట్లలో భక్తులకు విఐపి దర్శన సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు మంత్రి సురేఖ ప్రకటించారు. పైలట్ ప్రాజెక్టుగా అమలుచేస్తున్న ఈ కార్యక్రమం విజయవంతమైతే మరిన్ని రూట్లలో ఈ కార్యక్రమాన్ని విస్తరిస్తామని తెలిపారు. వేములవాడ, కొండగట్టు, ధర్మపురి, కొమురవెల్లి ఒక సర్క్యూట్ గా, మన్యంకొండ, శ్రీరంగపూర్, జోగులాంబ దేవాలయం, అమ్మపల్లి దేవాలయం ఒక సర్క్యూట్ గా, డిచ్ పల్లి దేవాలయం, బాసర, కామారెడ్డిలో ప్రముఖ దేవాలయాలు ఒక సర్క్యూట్ గా భక్తులకు విఐపి దర్శన సౌకర్యాన్ని అందుబాటులోకి తెస్తున్నట్లు అధికారులు మంత్రికి వివరించారు. ఈ సౌకర్యాన్ని వినియోగించుకునే భక్తులకు సంబంధిత దేవాలయ మొమెంటో అందించి, శాలువాతో సత్కరించనున్నట్లు అధికారులు మంత్రికి స్పష్టం చేశారు. గైడ్, వీడియోగ్రాఫర్, ఫోటోగ్రాఫర్ లు విఐపి భక్తులకు సేవలందించనున్నట్లు కమిషనర్ హన్మంతరావు మంత్రికి వివరించారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక
గురువారం19 సెప్టెంబర్ 2024

## రచ్చబండ మండల్ న్యూ నాగోల్ రోడ్ నెంబర్.1లో
# ఘనంగా అన్నదాన కార్యక్రమం...

ప్రజావినికిడి,(న్యూ నాగోల్):





నాగోల్ లోని రోడ్ నెంబర్.1లో రచ్చబండ మండల్,ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయకుడికి 12వ రోజు ఘనంగా పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం ఎంతో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ,గత 4 సంవత్సరాల నుండి ఇక్కడ ఇదేవిధంగా వినాయకుడిని నెలకొల్పి గణ పూజలు నిర్వహిస్తామని అన్నారు.నవరాత్రి ఉత్సవంలో భాగంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు.బుధవారం నాడు జరిగిన అన్నదాన కార్యక్రమంలో దాదాపుగా 2,500 మంది పైగా భక్తులు పాల్గొన్నారని తెలిపారు.ఆ విఘ్నేశ్వరుడి దయవల్ల ప్రజలందరూ బాగుండాలని కోరారు. 20వ తేదీన భద్రాచలంలో నిమజ్జనం చేస్తామని అన్నారు.భక్తులు పెద్ద ఎత్తున పాల్గొనాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సిహెచ్. యాదగిరి,పి. విరా,సంతోష్,కాశి,ఐ. సిద్ధు,సిహెచ్. శివ,షరీఫ్,జి. మధు,పి.వెంకటేష్,సిహెచ్. రాములు,రామకృష్ణ రాజు,కె . నాగరాజు,పూజారి, తదితర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# గండిపేట చెరువులో
# గుర్తు తెలియని మృత దేహం లభ్యం..

**ముస్లిమ్స్ లకు సంబంధించిన్న చిహ్నాం ఉంది..**

**మృతి చెందిన మహిళా వ్యక్తి 25 నుంచి 30 సంవత్సరాల వయసు**

**నార్సింగి పెట్రోలింగ్ మొబైల్ పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా సమాచారం..**



ప్రజావినికిడి, (రాజేంద్రనగర్): సెప్టెంబర్ 18, రాజేంద్రనగర్ నియోజకవర్గం నార్సింగి పెట్రోలింగ్ మొబైల్ ఏరియాలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా నెమలి ఫామ్ హౌస్ కి సమీపమంలో గండిపేట చెరువులో ఒక మృతదేహం నీటిలో తేలియాడుతుందని సమాచారం రావడంతో వెంటనే నేను మా సిబ్బంది అట్టి ప్రదేశానికి చేరుకొని పరిశీలించి చూడగా అట్టి మృతదేహము ఆడ వ్యక్తి అయి ఉండి వయసు అందాజ 25 నుంచి 30 సంవత్సరాలు ఉన్నది మెరూన్ కలర్ టాప్ క్రీం కలర్ లెగ్గిన్ ధరించియున్నది. మెడలో నల్లని దారం తో కూడిన తాయత్తు ధరించి యుండి,అట్టి తయాత్తు పైన ముస్లిమ్స్ లకు సంబందించిన్న చిహ్నాం ఉందని,అయితే శవమం మొఖము మొత్తము ముక్కలు ముక్కలుగా అయ్యి గుర్తు పట్టడానికి వీలు లేకుండా అయినది ఇట్టి మృతదేహాన్ని పరిశీలించి చూడగా ఆ శవం గత పది నుంచి 15 రోజులు క్రితమే వరదలలో కొట్టుకు వచ్చి ఉండవచ్చు లేదా చనిపోయి ఉండవచ్చు లేదా ఇంకేదైనా కారణంచే చనిపోయి ఉండవచ్చు.సరైన మరణ కారణం కొరకు ఉస్మానియా మార్చరీకి తరలించి పోస్టుమోర్టెమ్ నిర్వహించుడం జరిగింది.ఎవరికైనా చనిపోయిన ఆడ మనిషి గురించి తెలిసినచో నార్సింగి పోలీస్ స్టేషన్ మొబైల్ నెంబర్ 8712568341, 9490617189 లకు సంప్రదించాలని నార్సింగ్ ఎస్ ఐ మురళీధర్ కోరారు.

# గుర్తు తెలియని మృతదేహం లభ్యం..

**కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న శంషాబాద్ పోలీసులు..**



ప్రజావినికిడి, (శంషాబాద్):సెప్టెంబర్ 18, పిర్యాదురాలు మూడవత రాజు కానిస్టేబుల్ 16 న నాడు ఉదయం 09:30 గంటల నుండి శంషాబాద్ మండలం తొండూపల్లి ఏరియా లో పెట్రోలింగ్ విధులు నిర్వహిస్తుండగా మద్యాహ్నం అందజ సమయం 03:00 గంటలకు తొండూపల్లి మసీదు పక్కనే ఒక గుర్తు తెలియని పురుషుడు చనిపోయాడని అక్కడ నమాజ్ కు వెళ్ళే వాళ్ళు ఫిర్యాదుదారుడికి సమాచారం అందించగా వెంటనే ఫిర్యాదుదారు సంఘటనా స్థలానికి వెళ్ళి చూడగా,అక్కడ ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి చనిపోయి ఉన్నాడు చనిపోయిన వ్యక్తి ని పరిశీలించగా అట్టి వ్యక్తి యొక్క వయస్సు సుమారు 50 ఏళ్ల నుంచి 55 ఏళ్లలోపు వుంటాడు, ఎత్తు 5.2 అడుగుల ఎత్తు,చామనచాయా రంగు కలదు,తెలుపు రంగు బనియన్,బ్లూ కలర్ ప్యాంట్ ధరించి ఉన్నాడు. తలపై బ్లాక్, వైట్ కలర్ వెంట్రుకలు అతనికి తెల్లని,నల్లని వెంట్రుకలు తో గడ్డం ఉన్నది,అతని కుడి ఛాతీ పైన పుట్టుమచ్చ ఉన్నదని, మరణించిన గుర్తు తెలియని పురుషుడు గత కొన్ని రోజులుగా తగినంత ఆహారం లేకపోవడం వల్ల మరణించినట్లు తెలుస్తోంది అని పేర్కొన్నాడు. విచారణలో అట్టి చనిపోయిన గుర్తు తెలియని వ్యక్తి గత కొద్దిరోజులుగా తొండుపల్లి గ్రామంలో భిక్షాటన చేస్తూ జీవిస్తున్నట్లు తెలిసింది.అని తెలిపి పిఎస్కి వచ్చి అవసరమైన చర్యలు తీసుకోవాలని పిర్యాదుదారుడు అభ్యర్థించినాడు.ఇట్టి విషయంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామనిఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నరెందర్ రెడ్డితెలిపారు.

# ఆస్తుల పరిరక్షణకు హైడ్రా తరహా చర్యలు..

కొత్తగూడెం ప్రజావినికిడి,:




ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణి ఆస్తులు, క్వార్టర్లను పరిరక్షించడం అందరి బాధ్యత అని సీఎండీ ఎన్.బలరామ్ చెప్పారు. దీన్ని కాపాడుకోవడానికి ప్రతీ ఒక్క ఉద్యోగి కృషి చేయాలన్నారు. సింగరేణి ఆస్తులు, క్వార్టర్ల పరిరక్షణకు హైడ్రా తరహా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో కొత్తగూడెం నుంచి జీఎం(విజిలెన్స్) ప్రసాదరావు, విజిలెన్స్ అధికారులు పాల్గొన్నారు.సింగరేణి సంస్థ చరిత్రలోనే తొలిసారిగా కంప్యూటర్ ఆధారిత ఉద్యోగ నియామక పరీక్షలను అత్యంత పారదర్శకంగా నిర్వహించిందని సీఎండీ ఎన్.బలరామ్ తెలిపారు. ఇందులో 272 ఎక్స్ టర్నల్ పోస్టుల ప్రొవిజినల్ మెరిట్ లిస్టును కూడా విడుదల చేసినట్లు పేర్కొన్నారు. త్వరలోనే మిగిలిన 327 పోస్టుల ఫలితాలను విడుదల చేయనున్నట్లు చెప్పారు.

# స్మార్ట్ సిటీ అపార్ట్మెంట్లో ఘనంగా వినాయకుడి శోభాయాత్ర..
## వసుదైక కుటుంబానికి నిదర్శనం స్మార్ట్ సిటీ..

ప్రజావినికిడి,(చింతలకుంట):





శక్తి నగర్ లోని స్మార్ట్ సిటీ అపార్ట్మెంట్లో మాజీ అధ్యక్షులు నల్లగొండ కాంగ్రెస్ నాయకులు కంచర్ల విజయేందర్ రెడ్డి,అపార్ట్మెంట్ అధ్యక్షులు డాక్టర్ శ్యాం ప్రసాద్ రెడ్డి,టీ.శశాంక్ రెడ్డి,కోశాధికారి వెంకట్ రెడ్డి,వినాయక ఉత్సవ సమితి సభ్యుల సంయుక్త ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకలు ఎంతో అంగరంగ వైభవంగా జరిగాయి.ఇందులో భాగంగా తొమ్మిదవ రోజు ఆదివారం నాడు ఘనంగా నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. అపార్ట్మెంట్ వాసులంతా డప్పు వాయిద్యాలతో డీజే ఆటలతో కోలాటాలతో ఎంతో సందడిగా గణపయ్య శోభాయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కంచర్ల విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఇదే విధంగా వినాయక చవితి వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహిస్తామని అన్నారు.వసుదైక కుటుంబం లాగా అపార్ట్మెంట్ వాసులంతా కలిసి ప్రతి పండుగను కూడా ఎంతో ఘనంగా నిర్వహించుకుంటామని అన్నారు.నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజు ఘనమైన పూజలు,తీర్థప్రసాద వితరణ,ఆధ్యాత్మిక కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, పిల్లలకు గేమ్స్ నిర్వహిస్తామని తెలిపారు.మా అపార్ట్మెంట్ అందరికీ ఆదర్శంగా నిలవాలని సూచించారు.జరిగిన వేలం పాటలో కీర్తిశేషులు చక్ర హరి సుమతి గారి జ్ఞాపకార్థం వారి భర్త అంజమ రాజు 7 లక్షలకు లడ్డూను కైవసం చేసుకున్నారని తెలిపారు. అదేవిధంగా లక్కీ డ్రాలో చిన్న లడ్డును సి బ్లాక్ 203 సత్యనారాయణ దంపతులు దక్కించుకున్నారని అన్నారు.ఐదు లక్షల 61 వేలకి శశాంక్ రెడ్డి కలశాన్ని దక్కించుకున్నారని పేర్కొన్నారు.రెండు లక్షల 50 వేలకు శంకరయ్యకు పట్టు వస్త్రాలు దక్కాయని తెలిపారు.1 లక్ష 73 వేలకు సురేందర్ రెడ్డి కి బుక్కు పెన్ను దక్కిందని వెల్లడించారు.ఆ విగ్నేశ్వరుడి దయవల్ల ప్రజలందరూ బాగుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో అపార్ట్మెంట్ వాసులు, మహిళలు,పిల్లలు, పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వినాయక నగర్ గణేష్ లడ్డు వేలం పాటలో 1,11,116 రూపాయలకు
# లడ్డు దక్కించుకున్న నున్న సైదులు (జి కె రియల్ ఎస్టేట్)

ప్రజావినికిడి, (పెద్ద అంబర్పేట్):



మున్సిపల్ పరిధిలోని పసుమాముల వినాయక నగర్(ఇటుకల లేఔట్ )కాలనీలో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.కాలనీ వాసులందరూ నిత్యం ప్రత్యేక పూజలు చేస్తూ అన్న ప్రసాదం వంటి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు, నవరాత్రుల్లో చివరి ఘట్టమైన లడ్డు వేలం పాటలోబంధం శ్రీనివాసులు,కాలనీ అధ్యక్షులు వెంకట్ రెడ్డి,కొత్త చంద్రశేఖర్ రెడ్డి, గుండాల శంకరయ్య,నున్న సైదులు(జి కె రియల్ ఎస్టేట్),గోవర్ధన్ రెడ్డి, వీరి మధ్య జరిగిన హెూరాహెూరి పోరులో 111116/- రూపాయలకు అక్షరాల ఒక లక్ష 11 వైల 116 రూపాయలకు నున్న సైదులు(జి కె రియల్ ఎస్టేట్) కైవసం చేసుకున్నారు.ఈ సందర్భంగ నున్న సైదులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లడ్డు వేలం పాటలో పాల్గొంటానని ఈ సంవత్సరం ఆ గణేష్ ని ఆశీస్సులతో లడ్డు మా కుటుంబానికి దక్కడం చాలా సంతోషంగా ఉందని ఆ గణేష్ ని ఆశీస్సులు మా కుటుంబం పై ఎల్లప్పుడూ ఉండాలని ప్రజలందరూ కాలనీ వాసులందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆ గణేష్ ని వేడుకుంటున్నామని తెలిపారు.ఈ



కార్యక్రమంలో కాలనీవాసులు గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు తదిరులు పాల్గొన్నారు.

## మరో రెండు నెలల్లో అర్హులకు
# డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు

**షాద్ నగర్ ఎమ్మెల్యే**
**వీర్లపల్లి శంకర్ స్పష్టీకరణ**

**డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీకి**
**ఎమ్మెల్యే కృషి అభినందనీయం..**

**రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక..**

**షాద్ నగర్, కొత్తూరులో డబుల్ బెడ్**
**రూమ్ ఇండ్ల పరిశీలన**

**త్వరలోనే అధికారులతో సమీక్ష**
**సమావేశానికి కలెక్టర్ ఆదేశం..**

**అసంపూర్తిగా ఉన్న ఇండ్ల నిర్మాణ**
**పనులను చేపట్టేందుకు చర్యలు..**

**డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీకి**
**ఎమ్మెల్యే కృషి అభినందనీయం.. జిల్లా**
**కలెక్టర్ శశాంక ప్రశంస..**

ప్రజావినికిడి,(షాద్ నగర్):
నియోజకవర్గంలో
ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులకు అందించేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నారని మరో రెండు నెలల్లో ఈ ప్రక్రియను పూర్తి చేస్తామని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. బుధవారం బుధవారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గంలోని కొత్తూరు, షాద్ నగర్ మున్సిపాలిటీలలో నిర్మించిన
డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను జిల్లా కలెక్టర్ శశాంకతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా షాద్ నగర్ పట్టణంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ గృహ సముదాయాలను స్వయంగా పరిశీలించి స్థానిక




ఆర్డిఓ వెంకట మాధవరావు తదితర శాఖల అధికారులతో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణాలు కొన్ని అసంపూర్తిగా ఉన్నాయని వాటిని వెంటనే పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. అదేవిధంగా ఆయా ఇళ్లలో విద్యు విద్యుత్తు, మంచినీరు, ఇతర మౌలిక సదుపాయాల రూపకల్పనకు సంబంధించి వెంటనే పనులు ప్రారంభించాలని కలెక్టర్ ను కోరారు. అర్హులైన లబ్ధిదారులను పార్టీలకు రాజకీయాలకు అతీతంగా ఎంపిక చేసి వారికి అందజేస్తామని భరోసా ఇచ్చారు. అధికారులు ఈ అంశంలో కసరత్తు మొదలు పెట్టాలని అసంపూర్తిగా ఉన్న కొన్ని ఇండ్లలో పనులు చేపట్టాలని సూచించారు.మరో రెండు నెలలు ఈ ప్రక్రియ పూర్తవుతుందని సూచన ప్రాయంగా వెల్లడించారు.

### ఎమ్మెల్యే కృషి అభినందనీయం..
### కలెక్టర్ శశాంక..

షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కృషి అభినందనీయమని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక అభినందించారు. షాద్నగర్ నియోజకవర్గం లో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణ విషయంలో చాలా సందర్భాల్లో తనకు విజ్ఞాపనలు చేయడం జరిగిందని ఈ అంశంలో అర్హులకు ఇండ్లను కేటాయించే విధంగా ఎన్నో సందర్భాల్లో తనతో చర్చించారని తాను కూడా సంబంధిత అధికారులతో చర్చ



చేయడం జరిగిందని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. అసంపూర్తిగా ఉన్న ఇండ్లను వెంటనే పూర్తి చేసి అక్కడ ఏర్పాటు చేయాల్సిన మౌలిక సదుపాయాలను కల్పించి ఎమ్మెల్యే ఆదేశాల మేరకు త్వరలోనే అర్హులైన లబ్ధిదారులకు ఇండ్లను కేటాయించే విధంగా అధికారులు వెంటనే చర్యలు ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా స్థానిక ఆర్డిఓ వెంకట మాధవరావు తో పాటు సంబంధిత శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ శశాంక మాట్లాడారు.డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఎమ్మెల్యేతో కలిసి కలెక్టర్ ప్రత్యేకంగా పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శంకర్, మున్సిపల్ చైర్మన్ నరేందర్, కమిషనర్ చీమ వెంకన్న,ఆర్డిఓ వెంకట మాధవరావు, తాసిల్దార్ పార్థసారథి, కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ అలీ ఖాన్ బాబర్,పి. వెంకటరామిరెడ్డి, కొంకల్ల చెన్నయ్య,పి రఘు,చెంది తిరుపతి రెడ్డి,మహమ్మద్ ఇబ్రహీం,సయ్యద్ ఖదీర్,సీతారాం, సుదర్శన్ గౌడ్, కొమ్ము కృష్ణ, ముబారక్ అలీ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ గ్రామపార్టీ అధ్యక్షులుగా వీరారెడ్డి నియామకం



రాయపర్తి, సెప్టెంబర్ 18, ప్రజావినికిడి: రాయపర్తి మండలం బురహాన్ పల్లి గ్రామానికి చెందిన ఇంతల వీరారెడ్డి కాంగ్రెస్ తాత్కాలిక గ్రామపార్టీ అధ్యక్షులుగా బుదవారం నియమించినట్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ హమ్య నాయక్, మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డిలు ప్రకటించారు. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో అవకాశాన్ని కల్పించిన ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ హనుమండ్ల ఝాన్సీ రెడ్డి, ఆయన నియమాకానికి సహకరించిన ప్రతీ ఒక్కరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు చిర్ర మల్లయ్య, రామా నాయక్, జలగం యాకయ్య, మునావత్ మంజ్యా నాయక్, పరమేశ్ తదితరులు ఉన్నారు.

# పెండింగ్ డిఎలను విడుదల చేయాలి

- ఉపాధ్యాయులకు పిఆర్సిని వెంటనే ప్రకటించాలి
- పి.ఎస్.హెచ్.ఎం పోస్టులు మంజూరు చేయాలి
- అర్హుత కలిగిన వారికి పదోన్నతులు కల్పించాలి
- టిపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కడారి భోగేశ్వర్



**రాయపర్తి, సెప్టెంబర్ 18,** ప్రజావినికిడి,: తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్(టిపీటిఎఫ్) సభ్యత్వ నమోదులో కార్యక్రమంలో భాగంగా బుధవారం టిపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కడారి భోగేశ్వర్ రాయపర్తి మండల పరిధిలో పర్యటించారు. మండలంలోని జడ్పిహెచ్ఎస్ కొండూర్, కోలన్ పల్లి, బురాన్ పల్లి, మైలారం, ఊకల్, యుపిఎస్ గట్టికల్లు, పెరికేడు పలు పాఠశాలలను సందర్శించి, సమస్యలను సేకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొండూర్ గ్రామంలో రాష్ట్ర కార్యదర్శి కడారి భోగేశ్వర్ మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులకు పెండింగ్లో ఉన్న డిఏలను విడుదల చేస్తూ, పిఆర్సీని వెంటనే ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని ప్రతీ ప్రాథమిక పాఠశాలకు, తరగతికి ఒక ఉపాధ్యాయుడిని నియమించాలని అన్నారు. అన్ని ప్రాథమిక పాఠశాలలకు పి.ఎస్.హెచ్.ఎం. పోస్టులను మంజూరు చేయాలని హెచ్చరించారు. డీఈడీతో పాటు బీఈడీ అర్హత కలిగిన ఎస్జీటీ ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలని కోరారు. ఆర్థిక శాఖ వద్ద పెండింగ్లో ఉన్న అన్ని బిల్లులను వెంటనే విడుదల చేయాలన్నారు. సిపిఎస్ విధానం రద్దు చేసి, వెంటనే ఓపిఎస్ ను పునరుద్ధరించాలని కోరారు. కేజీబీవీ, యూఆర్ఎస్ ఉపాధ్యాయులు సిబ్బందికి కనీస మూలవేతనం చెల్లించాలన్నారు. మహిళా ఉపాధ్యాయుల మాదిరిగా 27 సెలవులు మంజూరు చేయాలని అన్నారు. సమగ్ర శిక్షా అభియాన్ లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేసి, అందరికీ కనీస టైం స్కేల్స్ వర్తింపజేయాలని అన్నారు. 317 జీవో ద్వారా మ్యూచ్ వల్ బదిలీ చేయబడిన ఉపాధ్యాయులకు బదిలీలు చేపట్టాలన్నారు. 317 జీవోలో స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులకు, పెండింగ్ లో ఉన్న 13 జిల్లాల స్పౌజ్ కేటగిరి ఉపాధ్యాయులకు వెంటనే న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గుమ్మడి వెల్లి వెంకటేశ్వర్లు, మాజీ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి ఉత్కూరి అశోక్, మండల నాయకులు, ఎం. శ్రీనివాస్, ఎండీ అబ్దుల్ సాబీర్, డి. సుధీర్ జీ. సౌమిత్రి తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీకి బహిరంగ క్షమాపణ చెప్పాలి

- కేంద్ర మంత్రి పదవి నుండి రవణీత్ సింగ్ బిట్టును తొలగించాలి
- జాతీయ రహదారిపై కాంగ్రెస్ నాయకుల ధర్నా



రాయపర్తి, సెప్టెంబర్ 18, ప్రజావినికిడి: కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి పదవి నుండి రవణీత్ సింగ్ బిట్టును వెంటనే తొలగించాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హమ్యా నాయక్, మండల అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి అన్నారు. ఏఐసిసి నాయకులు రాహుల్ గాంధీపై వివాదాస్పద వాఖ్యాలకు నిరసనగా బుధవారం వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించి, రవణీత్ సింగ్ బిట్టు దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రవణిత్ సింగ్ బిట్టును వెంటనే అరెస్ట్ చేయాలంటూ డిమాండ్ చేశారు. బాధ్యతగల కేంద్రమంత్రి పదవిలో ఉంటూ, ప్రతిపక్ష నేతపై ఇష్టానుసారంగా మాట్లాడిన బిట్టును వెంటనే మంత్రిపదవి నుంచి తొలగించాలంటూ డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీకి, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, రవణిత్ సింగ్ బిట్టులు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు మచ్చ రమేష్, మండల నాయకులు ఎస్సీసెల్ అధ్యక్షులు చిర్ర మల్లయ్య, ఎస్టీసెల్ అధ్యక్షులు గుగులోతు శ్రీనివాస్ నాయక్, రెంటాల గోవర్ధన్ రెడ్డి, మందాటి సుదర్శన్ రెడ్డి, మచ్చ నీలయ్య, ఉల్లెంగుల యాదగిరి, గబ్బెట బాబు, ఉల్లెంగుల నర్సయ్య, గారే బిక్షపతి, గుగులోత్ యాకుబ్, ఎండి గౌస్ ఖాన్, కోతి కళ్యాణ్, కందుకూరి కృష్ణ, పిరని ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# నల్లగొండ బిఆర్ఎస్ కార్యాలయాన్ని కూల్చేయండి

గులాబీ పార్టీకి షాక్ ఇచ్చిన హైకోర్టు | కార్యాలయ క్రమబద్దీకరణ పిటిషన్ కొట్టివేత

కట్టిన తర్వాత అనుమతి ఏమిటి | నేతలను తలంటిన హైకోర్టు

15 రోజులలో ఆ భవనాన్ని కూల్చేయాలని ఆదేశం | అలాగే రూ . లక్ష రూపాయిలు జరిమానా విధింపు



హైదరాబాద్, సెప్టెంబర్ 18, ప్రజావినికిడి: నల్లగొండ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని 15 రోజుల్లో కూల్చివేయాలని మున్సిపల్ శాఖకు తెలంగాణ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ముందుగా పార్టీ నాయకులే కార్యాలయానికి కూల్చివేసే అవకాశం ఇవ్వాలని , కూల్చనట్లయితే మున్సిపల్ శాఖ అధికారులు కూల్చివేయాలని ఆదేశించింది.కాగా నల్గొండలో నిర్మించిన పార్టీ ఆఫీసును రెగ్యులర్ చేసే విధంగా మున్సిపల్ శాఖకు ఆదేశాలు ఇవ్వాలని బీఆర్ఎస్ నాయకులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది ఆ పార్టీ.. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు ఆఫీస్ నిర్మాణం చేయకముందు ప్రభుత్వం నుంచి అనుమతి తీసుకోవాలి అని వ్యాఖ్యనించింది. నిర్మించిన తర్వాత ఎలా అనుమతి ఇస్తారని న్యాయమూర్తి పిటిషన్ దారులను ప్రశ్నించారు. అంతేకాకుండా అనుమతి లేకుండా పార్టీ కార్యాలయం నిర్మాణం చేసిన బీఆర్ఎస్ పార్టీ లక్ష రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని కూడా కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఇదిలా ఉంటే బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని వెంటనే కూల్చేయాలంటూ మున్సిపల్ కమిషనర్ను రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఇంతకుముందే పలుసార్లు ఆదేశించారు. కాగా ఆయన ఆదేశాలకు వ్యతిరేకిస్తూ బీఆర్ఎస్ నాయకులు కోర్టుకు వెళ్లగా ఇప్పుడు అక్కడ కూడా కారు పార్టీకి చుక్కెదురైంది. దీంతో ఆ కార్యాలయం కూల్చివేతకు అధికారులకు సిద్ధమవుతున్నారు.

## ఎపి , తెలంగాణకు ట్రైనీ ఐపిఎస్ లు




హైదరాబాద్, సెప్టెంబర్ 18, ప్రజావినికిడి:
కేంద్రం ప్రభుత్వం ఎపి, తెలంగాణకు ట్రైనీ ఐపీఎస్లను కేటాయించింది.మొత్తం ఎనిమిది మంది ఐపిఎస్ లను ఈ రెండు రాష్ట్రాలకు పంపనుంది. ఏపీకి దీక్ష (హరియాణా), బొడ్డు హేమంత్ (ఏపీ), మనీశా వంగల రెడ్డి (ఏపీ), సుస్మిత (తమిళనాడు) ను కేటాయించింది..ఇక తెలంగాణకు మనన్ భట్ (జమ్ము కశ్మీర్), సాయి కిరణ్ (తెలంగాణ), రుత్విక్ సాయి కొట్టే (తెలంగాణ), యాదవ్ వసుంధర (ఉత్తర్ ప్రదేశ్)ను కేటాయించింది..ఇక ఈ కొత్త ఐపిఎస్ లు ఈ నెల 20న సర్దార్ వల్లభాయ్ పటేల్ నేషనల్ పొలీస్ అకాడమీలో జరిగే పాసింగ్ పేరేడ్ లో పాల్గొననున్నారు.. అనంతరం వారికి కేటాయించిన రాష్ట్రాలలో బాధ్యతలు స్వీకరిస్తారు.

## మంత్రులు విధిగా గాంధీభవన్ రావాల్సిందే

### షెడ్యూలు ఖరారు చేస్తున్న పిసిసి చీఫ్

హైదరాబాద్ సెప్టెంబర్ 18, ప్రజావినికిడి:
రాష్ట్ర మంత్రులకు సంబంధించి టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సరికొత్త నిర్ణయం తీసుకున్నారు. ఇకపై వారానికి రెండు రోజులు మంత్రులు గాంధీభవన్కు వచ్చేలా ప్రణాళిక రూపొందించారు. ఆ మేరకు విధి విధానాలను, మంత్రుల షెడ్యూల్ను రూపొందించాలని గాంధీ భవన్ సిబ్బందికి టీపీసీసీ చీఫ్ ఆదేశాలు జారీ చేశారు. టీపీసీసీ అధ్యక్షులుగా మహేష్ కుమార్ గౌడ్ పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మంత్రులు ప్రతి వారంలో రెండుసార్లు గాంధీ భవన్ రావాలని



ఆయన సూచించారు. ప్రతి బుధ, శుక్రవారాలలో ఒక్క మంత్రి.. గాంధీ భవన్కు రావాలని మహేష్ సూచించారు. వచ్చే శుక్రవారం నుంచి గాంధీ భవన్కు మంత్రుల రాక ప్రారంభంకానున్నట్లు టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ వెల్లడించారు. తెలంగాణ పీసీసీ చీఫ్గా బాధ్యతలు చేపట్టిన మహేష్ ముందు పెద్ద సవాలే ఉంది. త్వరలో రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయి. తాము ప్రజా పాలనను అందిస్తున్నామని.. ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని కాంగ్రెస్ చెబుతోంది. మరోవైపు కాంగ్రెస్ పాలనపై ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ నేతలు దుమ్మెత్తిపోస్తున్న పరిస్థితి. ఈ నేపథ్యంలో త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలవడం మహేష్ ముందున్న అతిపెద్ద సవాల్గా చెప్పుకోవచ్చు. ఇకపోతే పార్టీలో సీనియర్ నేత మహేష్ కుమార్కు టీపీసీసీ చీఫ్ పదవి వరించింది. మహేష్కు నాలుగు దశాబ్దాలుగా పైగా కాంగ్రెస్ పార్టీతో అనుబంధం ఉంది. ఎలాంటి పదవులు ఆశించని వ్యక్తి ఆయన. అందరినీ కలుపుకుంటూ పోతూ అధిష్టానం తనకు అప్పగించిన పనులను చేసుకుంటూ వెళ్తుంటారు. టీపీసీసీ చీఫ్గా మహేష్ కుమార్ను కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించడంతో ఆయన ఆనందం వ్యక్తం చేశారు. తెలంగాణలో బీసీ ఓటర్లు ఎక్కువగా ఉండటం.. ఈ మధ్య కాలంలో బీసీ నినాదం ఎక్కువ వినిపిస్తుండటంతో.. బీసీ సామాజిక వర్గానికి చెందిన మహేశ్ కుమార్ గౌడ్కు పీసీసీ పదవి దక్కింది.

# వరదబాధితులకు అండగా కుమారి ఆంటీ

### సిఎం రేవంత్కు 50వేల సాయం అందచేత



హైదరాబాద్, సెప్టెంబర్ 18, ప్రజావినికిడి: కుమారీ ఆంటీ.. ఈపేరు పరిచయమక్కర్లేదు. హైదరాబాద్లో రోడ్ సైడ్ ఫుడ్ స్టాల్ పెట్టుకుని బిజినెస్ చేసుకుంటూ సోషల్ మీడియా పుణ్యమా అని ఒక్కసారిగా ఫేమస్ అయిపోయారు. ఆమె కూడా వరదబాధితు సమస్యలు చూసి చలించారు. తనవంతుగా సాయం చేసేందుకు ముందుకు వచ్చారు. ఈ మధ్య కురిసిన భారీ వర్షాలకు ఖమ్మం, వరంగల్ సహా చాలా జిల్లాలు చిగురుటాకులా వణికిన విషయం తెలిసిందే. దీంతో భారీగా నష్టం వాటిల్లింది. వందల సంఖ్యలో నిరాశ్రయులయ్యారు. వారిని ఆదుకునేందుకు ప్రముఖులు, కార్పొరేట్ కంపెనీలు ముందుకు వచ్చారు. అదే సమయంలో కుమారీ ఆంటీ కూడా తన వంతు సాయం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నివాసంలో ఆమె బుధవారం కలిశారు. ఆ సమయంలో ఆమె వెంట కుటుంబ సభ్యులు ఉన్నారు. అనంతరం వరద బాధితుల సహాయార్థం సీఎంఆర్ఎఫ్కు రూ.50 వేలను విరాళంగా అందించారు. సీఎం రేవంత్ రెడ్డి ఆమెను అభినందించారు. కుమారీ ఆంటీ సాయంపై నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు.

## టీనేజర్లకు ఇన్స్టాగ్రామ్ లో ప్రత్యేక అకౌంట్లు... మెటా నిర్ణయం

హైదరాబాద్, సెప్టెంబర్ 18, ప్రజావినికిడి:
పిల్లల జీవితాలపై సోషల్ మీడియా తీవ్ర ప్రభావం చూపుతుందని ఆందోళనలు వ్యక్తం అవుతున్న నేపథ్యంలో సోషల్ మీడియా దిగ్గజం మెటా కీలక నిర్ణయం తీసుకుంది. 18 సంవత్సరాల లోపు వారి కోసం ఇన్స్టాగ్రామ్ లో ప్రత్యేకంగా టీన్ అకౌంట్స్ను ప్రవేశపెట్టింది. పిల్లల ఇన్స్టా ను సురక్షిత వేదికగా మార్చేందుకు గానూ మెటా ఈ కీలక నిర్ణయం తీసుకుంది. యూఎస్, యూకే, కెనడా, ఆస్ట్రేలియా దేశాల్లో మంగళవారం నుండే కొత్త విధానాన్ని మెటా అమల్లోకి తీసుకొచ్చింది. కొత్తగా ఇన్ స్టా లో చేరే 18 ఏళ్ల లోపు వారికి ఇకపై టీన్ అకౌంట్లను ఇస్తారు. ఇప్పటికే ఉన్న ఖాతాలను 60 రోజుల్లోగా టీన్ అకౌంట్లుగా మార్పు చేస్తారు. టీన్ అకౌంట్స్ వారి పెద్దల పర్యవేక్షణలో ఉంటాయి. 16 ఏళ్ల లోపు ఉన్న యూజర్లు డీఫాల్ట్ సెట్టింగ్స్ను మార్పు చేసుకోవాలంటే తల్లిదండ్రుల అనుమతి తప్పనిసరి. దీని వల్ల పిల్లలు వాడే ఇన్స్టా అకౌంట్పై తల్లిదండ్రుల నిఘా సాధ్యమవుతుందని మెటా వెల్లడించింది. టీన్ ఖాతాలకు సెన్సిటివ్ కంటెంట్ కంట్రోల్ ఉంటుంది కాబట్టి చూపించే ఫీడ్ పై నియంత్రణ ఉంటుంది. డైరెక్ట్ మెసేజ్ లు, కామెంట్స్ లో అసభ్య పదజాలాన్ని ఇన్స్టా ఆటోమేటిక్గా ఫిల్టర్ చేస్తుంది. పేరెంట్స్ కావాలంటే పిల్లల ఇన్స్టా మెసేజ్లను యాక్సెస్ చేయవచ్చు అలానే రోజువారీ వినియోగాన్ని తనిఖీ చేయడం, నిర్ణీత సమయంలోనే ఇన్స్టా వాడకుండా బ్లాక్ చేయడం వంటివి చేయవచ్చు.

## కరోనాలో కొత్త వేరియంట్... 27 దేశాలకు వ్యాప్తి

హైదరాబాద్, సెప్టెంబర్ 18, ప్రజావినికిడి: యావత్ ప్రపంచాన్ని వణికించిన కరోనా మహమ్మారి ఇప్పటికీ ఉనికిని చాటుకుంటూనే ఉంది. కోవిడ్-19 వైరస్ ఆ తర్వాత అనేక విధాలుగా రూపాంతరం చెంది, వేరియంట్లు, సబ్ వేరియంట్లుగా వ్యాపిస్తోంది. తాజాగా, కరోనాలో మరో కొత్త వేరియంట్ కలకలం సృష్టిస్తోంది. ఇది 27 దేశాలకు పాకడం పట్ల ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ కరోనా వేరియంట్ ను ఎక్స్ఈసీగా పిలుస్తున్నారు. దీన్ని మొట్టమొదట జర్మనీలో గుర్తించారు. ఇది యూరప్ దేశాల్లో విజృంభిస్తోందని... జర్మనీతో పాటు, బ్రిటన్, నెదర్లాండ్స్, డెన్మార్క్ దేశాల్లో ఈ కొత్త వేరియంట్ పాజిటివ్ కేసులు అత్యధికంగా నమోదవుతున్నాయని గణాంకాలు చెబుతున్నాయి. అయితే, కరోనా వైరస్ లోని ఇతర రకాలతో పోల్చితే ఎక్స్ఈసీ వేరియంట్ వ్యాప్తి చెందే వేగం తక్కువేనని నిపుణులు అంటున్నారు. చలికాలంలో దీని ప్రభావం అధికంగా ఉండొచ్చని అంచనా వేస్తున్నారు. ఇది ఒమిక్రాన్ వేరియంట్ పరంపరలోనిదే కాబట్టి, వ్యాక్సిన్ తో నివారించవచ్చని తెలుస్తోంది.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక



# గ్రామాభివృద్ధిలో ప్రత్యేక అధికారులు కీలకం

**జయశంకర్ భూపాలపల్లి :** గ్రామాల అభివృద్ధిలో గ్రామ పంచాయతి ప్రత్యేక అధికారుల విధులు, బాధ్యతలు చాలా ముఖ్యమైనవని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం కాటారం మండల పరిషత్ కార్యాలయంలో కాటారం డివిజన్ గ్రామ పంచాయతి ప్రత్యేక అధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ

గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలు నిరంతరాయంగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వర్షాకాలం ముగిసినందున పారిశుధ్య కార్యక్రమాలు చాలా ముఖ్యమని మండల ప్రత్యేక అధికారులు గ్రామాల్లో వారంలో రెండు రోజులు తనిఖీలు చేస్తూ పర్యవేక్షణ చేయాలని తెలిపారు. గ్రామ పంచాయతీ సిబ్బంది విధులను పర్యవేక్షణ చేయటం చాలా ముఖ్యమని తెలిపారు. ప్రత్యేక అధికారులు పర్యటనలో గుర్తించిన అంశాలను పరిశీలించడానికి చర్యలు చేపట్టాలని తెలిపారు. పాఠశాలలు, సబ్ సెంటర్స్, రెసిడెన్సియల్ హాస్టల్స్, గ్రామపంచాయతీ భవనాలు, ప్లాంటేషన్ కంపోస్ట్ షెడ్డు, వైకుంఠధామాలు తనిఖీ చేయాలని, తనిఖీ ఫోటోలను గ్రూపులో పోస్ట్ చేయాలని తెలిపారు. మన గ్రామపంచాయతీ క్లీన్ అండ్ గ్రీన్ గా ఉండాలని అదే మన గోల్ అని తెలిపారు. వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున పారిశుధ్య కార్యక్రమాలను ముమ్మరంగా చేపట్టాలని ఆయన పేర్కొన్నారు. గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు పర్యవేక్షణ చేయటం వల్ల గ్రామాలు స్వచ్ఛతను సంతరించుకుని వ్యాధులు దరిచేరని సమాజం ఏర్పడుతుందని అన్నారు. గ్రామాలు స్వచ్ఛతకు జరుగుతున్న స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు. రహదారులు వెంబటి వ్యర్థాలు



తొలగించాలని అక్కడ మొక్కలు నాటి పచ్చదనం పెంపొందించే చర్యలు చేపట్టాలని తెలిపారు. గ్రామపంచాయతీ అధికారులు పర్యవేక్షణ చేయడం లేదని అపవాదులు రావొద్దని ఆయన పేర్కొన్నారు. ప్రజల సంక్షేమంలో మీరు భాగస్వాములుగా ఉన్నారని, పంచాయతీరాజ్ చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మీ అధికారాలను, విధులను వినియోగించుకోవాలని ఆయన తెలిపారు. ఆరుబయట వ్యర్థాలు కాల్చితే చర్యలు తీసుకోవాలని, కాల్చడం వల్ల శ్వాసకోశ వ్యాధులు వస్తాయని తద్వారా పర్యావరణం దెబ్బతింటుందని తెలిపారు. వ్యర్థాలు కాల్చితే నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ప్రకారం 25 వేల వరకు జరిమానా విధించడానికి అవకాశం ఉందని తెలిపారు. భగీరథ నీటి సరఫరా పర్యవేక్షణ చేయాలన్నారు. మంచినీటి సమస్య ఏర్పడితే తన దృష్టి తీసుకురావాలని సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతామని ఆయన పేర్కొన్నారు. వేసవిలో చేపట్టిన చర్యల వల్ల గ్రామాల్లో సమస్యలు రాకుండా చేశామని, భవిష్యత్తులో ఏదైనా సమస్య వస్తే తక్షణం పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ యొక్క సమావేశం ముఖ్య విధి గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని ఆయన పేర్కొన్నారు. విధులు అధికారాలు గురించి చట్టం గురించి తెలుసుకోవాలని గ్రామ పంచాయితీలో పర్యటించడం వలన గ్రామాలు స్వచ్ఛతను సంతరించుకుంటాయని పేర్కొన్నారు. ప్రతి వారంలో రెండు లేదా మూడుసార్లు తప్పనిసరిగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని ఆయన ఆదేశించారు.

శిక్షణ కార్యక్రమంలో విదులు అధికారాలపై సమగ్రమైన, స్పష్టమైన అవగాహన పెంపొందించుకోవాలని ఆయన పేర్కొన్నారు. గ్రామాల్లో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని ఆయన పేర్కొన్నారు. వ్యాపార, మాంసాహార వ్యాపారులతో సమావేశాలు నిర్వహించి ప్లాస్టిక్ వినియోగం తగ్గించే విధంగా అవగాహన కల్పించాలని అన్నారు.అమ్మపేరున మొక్కలు నాటేలా చర్యలు చేపట్టాలన్నారు. వనరుల ద్వారా ఆదాయం సమకూరే లా ప్రణాళికలు తయారు చేయాలని తెలిపారు.అనంతరం గ్రామ పంచాయతి కార్మికులను శాలువాతో సత్కరించి సేవలను అభినందించారు.అనంతరం స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంపై ప్రతిజ్ఞ చేపించారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కలెక్టర్ విజయలక్ష్మి, డిపిఓ నారాయణరావు, మండల ప్రత్యేక అధికారి సంజీవరావు, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాస్పత్రిలో మంత్రి జూపల్లి ఆకస్మిక తనిఖీ

వైద్యుల గైర్హాజరుపై ఆగ్రహం
సమయ పాలన పాటించాలని ఆదేశం

కొల్లాపూర్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు బుధవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా దవాఖానలో సూపరిన్టెండెంట్, డాక్టర్లు డ్యూటీకి రాలేదని గుర్తించిన మంత్రి జూపల్లి, వారి గైర్హాజరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. షో కాజ్ నోటీసులు జారీ చేసి వారి నుంచి వివరణ తీసుకోవాలని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిణి (ఆఓఉఖా) డాక్టర్ స్వరాజ్యలక్ష్మిని మంత్రి ఆదేశించారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం సౌకర్యాలు కల్పిస్తుంటే వైద్యులు, సిబ్బంది విధులను సక్రమంగా నిర్వహించకుండా నిర్లక్ష్యం వహించడం సమంజ సమేనా అని ప్రశ్నించారు. సమయపాలన పాటించకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ సందర్భంగా పలువురు పేషెంట్లతో మంత్రి జూపల్లి మాట్లాడి వైద్య సేవలపై ఆరా తీశారు. డాక్టర్లు, నర్సులు సరియైన సమయానికి రావటం లేదని, తమ పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నారని మంత్రికి వివరించారు. వైద్యులు, సిబ్బంది సమయ పాలన పాటిస్తూ.. రోగులకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని సూచించారు. ప్రజలకు మెరుగైన వైద్యం అందజేసే బాధ్యత మనపై ఉందని డాక్టర్లు, నర్సులతో అన్నారు. అనంతరం



దవాఖానలోని పలు విభాగాలను పరిశీలించారు. దవాఖానకు వస్తున్న పేషెంట్లు వివిధ విభాగాలను తెలిగ్గా గుర్తించేలా సైన్‌బోర్డులు పెట్టాలని సూచించారు. ఆసుపత్రి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. త్వరలో ఆసుపత్రి అభివృద్ధిపై కమిటీని ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఆసుపత్రి అభివృద్ధికి నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుంచి రూ. 25 లక్షలు కేటాయించనున్నట్లు మంత్రి వెల్లడించారు.

## గంగారాం మండలంలో మంత్రి సీతక్క పర్యటన

**మహబూబాబాద్ :** మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ గంగారాం మండలాల్లో మంత్రి సీతక్క, ఎంపి బలరాం నాయక్ పర్యటించి సుమారు 40 కోట్ల రూపాయల తో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.ఏజెన్సీ ప్రాంతం అవ్వడం తో పోలీసులు భారీ బందోబస్తు మధ్య పర్యటన కొనసాగింది. ఈ సందర్భంగా సీతక్క.ఎంపీ బలరాం నాయక్ లు మాట్లాడుతూ...వెనుకబడిన గంగారాం కొత్తగూడా మండలాలలో రోడ్డు లేని ప్రతి గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించడం జరుగుతుందని అన్నారు. దేశ కోసం పాటుపడి న రాహుల్ గాంధీని చంపుతామని బీజేపీ ఎమ్మెల్యే మాట్లాడటం శోచనీయం అని వాక్యాలు చేసిన ఎమ్మెల్యే పై బీజేపీ చర్యలు తీసుకొవాలని ,రాహుల్ గాంధీ కి ప్రధాని మోడీ వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బీజేపీ బీఆర్ ఎస్ పార్టీలు రెండు కూడా ఓకేటానని సచివాలయంలో రాజీవ్ గాంధీ విగ్రహం పెడితే బిఆర్ ఎస్ పార్టీ రాదాత్తం చేస్తుందని దేశానికి సేవ చేసిన నాయకుడు రాజీవ్ గాంధీ అన్న విషయం బిఆర్ ఎస్ గుర్తుంచుకోవాలని సూచించారు.అమరుల త్యాగల వలన తెలంగాణ రాష్టం ఏర్పడితే బోగాలను మాత్రం కేసీఆర్ కుటుంబం అనుభవించిందని అన్నారు.రాహుల్ గాంధీ పై బీజేపీ చేస్తున్న కుట్రల ను రాష్ట్రంలో రేవంత్ రెడ్డి పై బీఆర్ ఎస్ కుట్రలను తిప్పికొడతామని రెండు పార్టీలను హెచ్చరించారు.మా ప్రజా ప్రభుత్వం అని అర్హులైన ప్రతి పేద వారికి న్యాయం చేస్తామని అన్నారు.

## కోదాడ ఆర్డీవో కార్యాలయం ముందు బీజేపీ ధర్నా

**కోదాడ :** సూర్యాపేట జిల్లా, కోదాడ లో వరదలు వచ్చి 17 రోజులు గడుస్తున్న కానీ రాష్ట్ర ప్రభుత్వం నుంచి, ఎటువంటి ఆర్థిక సాయం అందలేదని, అలాగే ఎడమ కాలువ కింద ఉన్న పంట పొలాలు నీరు లేక, 50 వేల ఎకరాలు ఎండిపోతున్నాయని, దీనికి కారణం, సాగర్ ఎడమ కాలువ గండి పూడ్చకుండ ఉండడంమే అని అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో వరదలతో బుడమేరు పొంగిపొర్లి గండ్లు పడితే, మూడు రోజుల్లో పూడ్చారని, కానీ తెలంగాణలో మాత్రం, కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు. ఈ నేపథ్యంలో.. కోదాడ ఆర్డీవో కార్యాలయం ఎదుట బీజేపీ పార్టీ మోర్చ నాయకులు మరియు రైతులు, ధర్నా చేపట్టారు.

# జానీ మాస్టర్ పై పోక్సో కేసు బీజేపీ మహిళా మోర్చా ఆందోళన

**హైదరాబాద్ :** ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్‌పై కేసు నమోదైంది. జానీ మాస్టర్ తనపై లైంగిక వేధింపులకు పాల్పడ్డారని, అలాగే అత్యాచారం కూడా చేశాడంటూ ఓ అసిస్టెంట్ కొరియోగ్రాఫర్ మూడు రోజుల కిందట పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. రాయదుర్గం పోలీసులు జీరో ఎఫ్ఎస్ఐఆర్ నమోదు చేసి, కేసును నార్సింగి పీఎస్ కు బదిలీ చేశారు. ప్రస్తుతం జానీమాస్టర్ పరారీలో ఉన్నాడు. నార్సింగ్ పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. అయితే జానీ మాస్టర్ ప్రస్తుతం లడఖ్‌లో ఉన్నట్లు సమాచారం. రంగంలోకి దిగిన పోలీసులు.. ప్రత్యేక బృందాలతో లడఖ్ బయలుదేరారు. మరోవైపు ఈ కేసులో బాధితురాలికి వైద్య పరీక్షలు నిర్వహించారు. అలాగే బాధితురాలి స్టేట్‌మెంట్ రికార్డ్ చేశారు. అలాగే ఆమె నుంచి ఇప్పటికే సఖి, భరోసా బృందాలు తగిన వివరాలు సేకరించాయి. ఈ కేసులో మరిన్ని ఆధారాలు సేకరించేందుకు నార్సింగి పోలీసులు ప్రయత్నిస్తున్నారు. ఈ నేపథ్యంలో జానీ మాస్టర్ లడఖ్‌లో ఉన్నాడన్న సమాచారంతో పోలీసులు బృందాలు అక్కడికి బయలుదేరాయి. మరోవైపు ఈ కేసులో సంచలన విషయాలు ఒక్కొక్కటి వెలుగులోకి వస్తున్నాయి. మైనర్‌గా ఉన్నప్పటి నుంచే బాధితురాలిపై జానీ మాస్టర్ లైంగిక వేధింపులకు పాల్పడినట్లు ఆరోపణలు వస్తున్నాయి. అంతేకాదు మతం మార్చుకుని , పెళ్లి చేసుకోవాలని బెదిరింపులకు కూడా పాల్పడినట్లు వార్తలు వస్తున్నాయి.మరోవైపు జానీ మాస్టర్‌పై చర్యలకు తెలుగు సినీ ఇండస్ట్రీ స్వరం పెంచుతోంది. ఇందులో భాగంగానే



బాధితురాలికి ఓ స్టార్ హీరో అండగా నిలబడ్డాడని తెలుస్తోంది. అంతేకాదు ఆమెకు మద్దతు పలుకుతూ సినిమా అవకాశాలు కల్పిస్తానని భరోసా కూడా ఇచ్చాడని సమాచారం. అలాగే ఇతర నిర్మాతలు కూడా బాధితురాలికి అవకాశాలు ఇవ్వడానికి సిద్ధమవుతున్నారని సమాచారం. కాగా ఇప్పటికే బాధితురాలి ఫిర్యాదును టాలీవుడ్ విచారణ ప్యానెల్ రికార్డు చేసింది. జానీ మాస్టర్ లైంగిక వేధింపులకు సంబంధించి తమ వద్ద ఆధారాలు ఉన్నాయని ప్యానెల్ అంటోంది. మరోవైపు జానీ మాస్టర్ కేసుకు సంబంధించి ఆందోళనలకు సిద్ధమవుతోంది బీజేపీ మహిళా మోర్చా. జానీని అరెస్ట్‌చేసి.. బాధితురాలికి న్యాయం చేయకపోతే పెద్దఎత్తున నిరసనలు చేస్తామని హెచ్చరించింది. ఇది లవ్ జిహాదే అంటోంది బీజేపీ మహిళా మోర్చా. హిందూ అమ్మాయిని ట్రాప్‌చేసి.. మతం మారాలంటూ బెదిరించిన జానీపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## దళితులపై ఇంత కర్కశత్వమా..?జూపల్లిపై కేటీఆర్ ఫైర్

**హైదరాబాద్ :** దళితులపై చిర్రుబుర్రులాడిన ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుపై బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కొల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని జటప్రోల్ గ్రామంలోని సమీకృత గురుకుల పాఠశాల భవనం కోసం దళితుల భూమిని కాంగ్రెస్ ప్రభుత్వం ఎంచుకుంది. ఈ నేపథ్యంలో అన్యాయంగా మా భూమిని తీసుకోవద్దని న్యాయం చేయండని వచ్చిన దళితులపై ఇంత కర్కశత్వం ప్రదర్శిస్తారా..? అని కేటీఆర్ మండిపడ్డారు.బాధిత దళిత బిడ్డలు మీ భూములు ఇవ్వాలని అడగలేదు.. వారికి గతంలో ఇచ్చిన భూములను తీసుకోకుండా న్యాయం చేయండని మాత్రమే అడిగారు. అంత మాత్రాన నోరు మూయ్ అంటూ సెక్యూరిటీని పెట్టి పంపిస్తారా? ఇందిరమ్మ రాజ్యంలో దళితులకు న్యాయం చేయరా?? అణిచివేత ఎక్కువైతే తిరుగుబాటు మొదలవుతుందన్న సహజ సూత్రాన్ని మర్చిపోకండి? ఆ దళిత బిడ్డలే మీ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఘోరి కడుతరు అని జూపల్లి కృష్ణారావును కేటీఆర్ హెచ్చరించారు.మంగళవారం సదరు స్థలాన్ని పరిశీలిచేందుకు మంత్రి జూపల్లి రాగా, సర్వే నంబర్ 508లో ఎనిమిది ఎకరాల భూమిని నాటి జటప్రోల్ సంస్థానాధీశులు రాజా జగన్నాథరావు తమకు ఇచ్చారని దళితులు కిష్టన్న, పెంటయ్య, బాలయ్య, బాలపీరు, సంగమయ్య, శేషమ్మ, శాలయ్య, బాలయ్య తెలిపారు.

## గణేష్ నిమజ్జనానికి వసతులు కరువు..

రామాయంపేట బిజెపి పట్టణ అధ్యక్షుడు భానుచందర్



**రామాయంపేట,సెప్టెంబర్18** భారతీయ జనతా పార్టీ రామయంపేట శాఖ ఆధ్వర్యంలో గణేష నిమర్జనం పురస్కరించుకొని చెరువులను సందర్శించడం జరిగింది.రామయంపేట లో ఉన్నటువంటి సర్వేకుంట,కొచ్చేరువులను పరిశీలించడం జరిగింది.మున్సిపల్ అధికారులు సరైన ఏర్పాట్లు చేయకపోవడం విద్యుత్ దీపాలు కొచెరువులో ఏర్పాటు చేయలేకపోయారు.దీనివల్ల నిమర్జనానికి చాలా ఇబ్బందులు పడ్డామని తెలిపారు.చిన్న పిల్లలు పెద్దవాళ్లు నిమజ్జనానికి రావడం జరుగుతుంది అని,కరెంటు డిపార్ట్మెంట్,మున్సిపల్ అధికారులు,పోలీస్ సిబ్బంది వీటిని వెంటనే తక్షణమే చర్య ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు దమ్మయ్యగారు భానుచందర్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చింతల శేఖర్,ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు వెలుముల రమేష్,సీనియర్ నాయకులు ఫుల్ శంకర్ గౌడ్,ప్రధాన కార్యదర్శి అవినాష్ రెడ్డి,బూత్ అధ్యక్షులు అవినాష్,నితిన్,సంతోష్,శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎస్ఎంఈ కొత్త పాలసీతో సామాజిక న్యాయం

**హైదరాబాద్ :** ఎంఎస్ఎంఈ కొత్త పాలసీ లో సామాజిక న్యాయం చేకూరుతుంది. దశల వారీగ ఎంఎస్ఎంఈ పెండింగ్ సబ్సిడీ నిధులు విడుదల చేస్తామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం జరిగిన ఎంఎస్ఎంఈ భేటీలో అయన పాల్గొన్నారు. భట్టి మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్ర చరిత్రలోనే ప్రత్యేకంగా ఎంఎస్ఎంఈ పాలసీ లేదు.. ఇది మొదటిసారి ఓ చరిత్ర. ఎంఎస్ఎంఈ ల సమగ్ర అభివృద్ధికి కొత్త పాలసీ లో అన్ని అంశాలను పొందుపరిచారు? పాలసీ అద్భుతంగా ఉంది. రాష్ట్ర , ఎంఎస్ఎంఈ ల అభివృద్ధికి కొత్త పాలసీ దోహదపడుతుందని అన్నారు. ఎంఎస్ఎంఈ లను అభివృద్ధి చేయాలని మా నాయకుడు రాహుల్ గాంధీ హైదరాబాద్తాజ్ డెక్కన్ హోటల్ లో సమావేశంలో దిశ నిర్దేశం చేశారు. సీఎం కొత్త పాలసీ తెచ్చారు. ఎంఎస్ఎంఈ కంపెనీ ల్లో టేక్ ఓవర్ ప్రమాదం లేదు. రాష్ట్రంలో కొత్త ఆవిష్కరణల కోసం మంత్రి శ్రీధర్ బాబు నిత్యం శ్రమిస్తున్నారని అన్నారు.

## గురుకులం నుంచి ముగ్గురు విద్యార్థులు అదృశ్యం

**నల్గొండ :** నల్లగొండ జిల్లా పరిధిలోని దేవరకొండ మైనారిటీ గురుకుల పాఠశాల హాస్టల్ విద్యార్థుల మిస్సింగ్ కలకలం రేపింది. పాఠశాలకు చెందిన ముగ్గురు పదో తరగతి విద్యార్థులు మంగళవారం నుండి కనబడకుండా పోయారు. దాంతో.. పాఠశాల నిర్వాహకులు పోలీసులకు పిర్యాదు చేశారు. విద్యార్థుల మిస్సింగ్ పై పేరెంట్స్, పాఠశాల నిర్వాహకులు ఆందోళన చెందుతున్నారు. కాగా.. పాఠశాల సిబ్బంది వేధింపుల కారణంగా తమ పిల్లలు పారిపోయారని తల్లితండ్రులు ఆరోపిస్తున్నారు. ఘటనకు పాఠశాల నిర్వాహకులే భాధ్యత వహించాలని అంటున్నారు. ఇక విద్యార్థుల మిస్సింగ్ ను సీరియస్ గా తీసుకున్న పోలిసులు.. వారి కోసం రెండు, మూడు బృందాలుగా గాలిస్తున్నారు.

## చత్తీస్-ఘడ్‌లోని ఓ పోలీస్ క్యాంప్‌లో కాల్పుల కలకలం

**బీజాపూర్ :** చత్తీస్ ఘడ్ రాష్ట్రం బలరాంపూర్ జిల్లాలోని ఒక పోలీసు క్యాంపులో కాల్పులు కలకలం రేపాయి. బలరాంపూర్ జిల్లాలోని భూతాహి పోలీస్ క్యాంపులో తోటి జవాన్లపై ఒక జవాను కాల్పులు జరిపాడు. కాల్పుల్లో ఇద్దరు జవాన్లు మృతి చెందారు. మరొక జవాన్ కు తీవ్ర గాయాలు అయ్యాయి. గాయాల పాలైన జవాన్ ను ఆసుపత్రికి తరలించారు. కాల్పుల ఘటనను జిల్లా ఎస్పీ రాజేష్ అగర్వాల్ ధృవీకరించారు

## మరో వివాదంలో కోదాడ మాజీ ఎమ్మెల్యే

**కోదాడ :** సూర్యాపేట జిల్లా, కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ మరో వివాదంలో ఇరుక్కున్నారు. వరద బాధితులను పరామర్శిస్తూ.. ప్రజల్లో క్రేజ్ కొట్టేయాలనుకుంటే ఆయన చేసిన అతి అభాసుపాలు చేసింది. వరద బాధితులకు ఫోటోల ముందు ఎలా ఫోజులియ్యాలో ట్రైనింగ్ ఇస్తూ అడ్డంగా బుక్కైపోయాడు బొల్లం. తన పర్యటన ద్వారా అధికార పార్టీ నేతల బెండు తీస్తారనుకుంటే.. వరద బాధితుల దగ్గర ఓవర్ యాక్టింగ్ చేసి ఆయనే బెండై పోయాడు. ఇప్పుడీ వీడియోను ప్రత్యర్థులు అయిన అధికార పార్టీ నేతలు సోషల్ మీడియాలో వైరల్ చేస్తుండడంతో.. బొల్లం మల్లయ్య పై సర్వత్రా విమర్శలు వస్తున్నాయి. కాగా.. ఈ పరిణామంతో ప్రజల్లో సానుభూతి రాకపోగా.. బొల్లం కు కొత్త సమస్యను తెచ్చిపెట్టినట్టయ్యింది..

## ఆవుల రవాణాను అడ్డుకున్న భజరంగ్ దళ్

**సూర్యాపేట :** హుజుర్ నగర్ పట్టణంలోని సీతారామ్ నగర్ లో ఓ వ్యక్తి ద్వారా కోదాడ పట్టణానికి చెందిన వ్యక్తి పది అవు దూడలను కొనుగోలు చేసారు. వీటిని బొలెరో వాహనం లో విచక్ష రహితంగా కాళ్ళను తాళ్లతో కట్టి తరలిస్తుండగా బజరంగ్ దళ్ సభ్యులు పట్టుకున్నారు. ఆవు దూడలను మున్సిపాలిటీలో ఉంచారు. పోలీసులకు సమాచారం అందించారు. ఈ సందర్భంగా బజరంగ్ దళ్ సభ్యులు శివ మాట్లాడుతూ గతంలో కూడా చాలా సార్లు గోవులను పట్టుకొని గో శాలకు తరలించడం జరిగింది. హుజుర్ నగర్ పట్టణంలో బొలెరో వాహనంకి చుట్టూ పట్టాలు కట్టి గుట్టు చప్పుడు కాకుండా ఆవు దూడలకు తరలిస్తున్నారు. వాహనం మీద డౌట్ వచ్చి అపి చూడగా అందులో దూడలు కనిపించాయి. డ్రైవర్ ను అడగక పొంతన లేని సమాధానం చెప్పడంతో పోలీసులు సమాధానం ఇవ్వడం జరిగింది. పోలీసులు వచ్చి ఆవు దూడలను మున్సిపల్ ఆఫీస్ లో దించి వాహనం ను పోలీస్ స్టేషన్ కి తరలించారు. గతంలో చాలా సార్లు ఆవులను కొనేవాళ్ళకి చెప్పడం జరిగింది. బోలోరో వాహనం లో 10 ఆవు దూడలను తరలించారు. అవి ఊపిరి ఆడక ఇబ్బంది పడుతున్నాయి. తాళ్లతో కట్టివేయడం వల్ల కాళ్ళు వాపుకి గురైయని అన్నారు.

## బాలిక విద్యాలయాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి

**నాగార్జునసాగర్ :** తిరుమలగిరి సాగర్ మండల కేంద్రంలో గల కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాన్ని పరిశీలించిన నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయ వీర్ రెడ్డి.. అనంతరం పాఠశాల విద్యార్థులతో కలిసి భోజనం చేసి వారి సమస్యల గురించి అడిగిన ఎమ్మెల్యే... ఈ సందర్భంగా మండల కేంద్రంలోని నూతనంగా నిర్మిస్తున్న కేజీబీవీ పాఠశాల నూతన భవన నిర్మాణాన్ని విద్యాశాఖ అధికారులు, స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు..

# తమిళ దర్శకుడితో సినిమా చేసేందుకు ఎన్టీఆర్ ఆసక్తి







'దేవర' సినిమాకు పని చేసిన వారిన కష్టాన్ని ఎప్పటికీ మర్చిపోనని ఎన్టీఆర్ అన్నారు. ఆ చిత్రం అందరికీ ప్రత్యేకమేనని పేర్కొన్నారు. చెన్నైలో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడారు. 'చెన్నై నాకెంతో ప్రత్యేకం. బాల్యంలో కూచిపూడి నృత్యం ఇక్కడే నేర్చుకున్నా. 'దేవర'కు మూలస్తంభాలైన దర్శకుడు, సినిమాటోగ్రాఫర్ తదితరులతో వేదిక పంచుకోవడం సంతోషంగా ఉంది. ఈ సినిమాలో జాన్వీ కపూర్ అద్భుతంగా నటించారని పేర్కొన్నారు. మన భాషలు వేరు కావొచ్చు. కానీ, మనందరినీ ఒక్కటిగా చేసేది సినిమా. కోలీవుడ్, టాలీవుడ్, శాండిల్‌వుడ్ అనేవి పేరుకు మాత్రమే. ప్రేక్షకులంతా ఒక్కటేనని బాక్సాఫీసు వద్ద ఎన్నో సినిమాలు నిరూపించాయి. తెలుగు సినిమా పరిశ్రమకు తొలి అడుగు చెన్నైలోనే పడింది. సినిమా ప్రమోషన్స్‌కు ఈ నగరం కూడా కీలకంగా మారిందని అన్నారు. వెట్రిమారన్ సర్.. తమిళ్‌లోనైనా నాతో ఒక సినిమా చేయండి. మేం దాన్ని తెలుగులో డబ్ చేసుకుంటాం' అని దర్శకుడిపై అభిమానాన్ని చాటుకున్నారు ఎన్టీఆర్. 'ఎన్టీఆర్ 30' (దేవర) సినిమాకి అనిరుధ్ పని చేయాలంటూ ఎన్టీఆర్ ఫ్యాన్స్ ట్విటర్‌లో హ్యాష్‌ట్యాగ్ క్రియేట్ చేసి, ట్రెండింగ్‌లో నిలిపారు. ఆ తర్వాత కొరటాల శివ నన్ను కలిసి, బేసిక్ ఐడియా చెప్పారు. హైదరాబాద్‌లో నా ఫ్రెండ్ తారక్ అన్న. ఆయన ఎనర్జీని మ్యాచ్ చేయడం కష్టం. 'దేవర'పై నాకు, నా టీమ్‌కు ఎంతో నమ్మకం ఉంది. ఈ ప్రాజెక్టులో భాగమైనందుకు గర్వంగా ఫీలవుతున్నాం అని సంగీత దర్శకుడు అనిరుధ్ అన్నారు. జాన్వీ కపూర్ మాట్లాడుతూ.. చెన్నై నాకు స్పెషల్. అమ్మ (శ్రీదేవి)కు ఇక్కడ ఎన్నో జ్ఞాపకాలుండేవి. తమిళ సినిమాలో నటించాలని ఆకాంక్షిస్తున్నా. 'దేవర' కోసం మేమంతా ఎంతో కష్టపడ్డాం. ఈ చిత్రం మీ అందరికీ నచ్చుతుందనుకుంటున్నా అని పేర్కొన్నారు.



# తెలుగులో కరీనా ఎంట్రీ ?

సినీ పరిశ్రమలో దాదాపు 25 ఏళ్లు పూర్తి చేసుకున్నారు నటి కరీనా కపూర్ .కెరీర్ ఆరంభం నుంచి బాలీవుడ్‌లోనే ఉన్న ఆమె ప్రస్తుతం దక్షిణాది సినిమాల్లోనూ నటించేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు. ఈ క్రమంలోనే ఆమె ఓ భారీ ప్రాజెక్ట్ కోసం సంతకం చేసినట్లు వార్తలు వస్తున్నాయి. భారతీయ చిత్ర పరిశ్రమలో మునుపెన్నడూ లేనివిధంగా అత్యంత భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతోన్న ఓ ప్రతిష్టాత్మక మూవీలో కరీనాకపూర్ భాగమయ్యారంటూ బీటౌన్‌లో వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఈనేపథ్యంలోనే ప్రభాస్ 'స్పిరిట్' , మహేశ్ బాబు, రాజమౌళి ప్రాజెక్టులు తెరపైకి వచ్చాయి. ఆ రెండు చిత్రాల్లో ఒక దాని కోసం ఆమె సైన్ చేశారని టాక్. ప్రభాస్ హీరోగా సందీప్ రెడ్డి వంగా తెరకెక్కించనున్న భారీ ప్రాజెక్ట్ 'స్పిరిట్'. సుమారు రూ.500 కోట్ల భారీ బ్జడెట్‌తో యాక్షన్ డ్రామాగా సిద్ధం కానుంది. ప్రభాస్ తొలిసారి పోలీస్ పాత్రలో అలరించనున్నారు. ఈ ఏడాది చివరిలో ఈ సినిమా షూటింగ్ మొదలుపెట్టే అవకాశం ఉంది. 2026లో విడుదల కానుంది. ప్రస్తుతం దీని ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నట్లు సమాచారం. ఈ సినిమాలో హీరోయిన్‌గా కరీనాకపూర్ కనిపించనున్నారని.. విలన్‌గా ఆమె భర్త, నటుడు సైఫ్ అలీఖాన్ నటించనున్నారని నెట్టింట వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఈమేరకు చర్చలు జరిగాయని సమాచారం. దీనిపై చిత్రబృందం నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. మహేశ్‌బాబు కథానాయకుడిగా ఎస్.ఎస్.రాజమౌళి దర్శకత్వంలో ఓ యాక్షన్ అడ్వెంచర్ మూవీ పట్టాలెక్కనున్న సంగతి తెలిసిందే. భారీ బ్జడెట్‌తో ప్రతిష్టాత్మకంగా దీనిని సిద్ధం చేయనున్నారు. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. త్వరలోనే ఇది సెట్స్ పైకి వెళ్లనుంది. 'గరుడ' అనే టైటిల్ ప్రచారంలో ఉంది. ఈ చిత్రంలో కరీనాకపూర్ నటించనున్నారని.. ఇప్పటికే చిత్రబృందం ఆమెను సంప్రదించినట్లు వార్తలు వస్తున్నాయి. రాజమౌళి సినిమా కావడంతో కరీనా కూడా వెంటనే ఓకే చెప్పారని టాక్. ఈ వార్తలపై నటి టీమ్ నుంచి ఏ విధమైన స్పందన రాలేదు.

# తండేల్.. మళ్ళీ ప్లాన్ చేంజ్?



అక్కినేని హీరో నాగ చైతన్య హీరోగా చందూ మొండేటి దర్శకత్వంలో తెరకెక్కుతోన్న పాన్ ఇండియా మూవీ 'తండేల్'. గీతా ఆర్ట్స్2 బ్యానర్ లో బన్నీ వాస్ ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. శ్రీకాకుళం బ్యాక్ డ్రాప్ లో ఈ మూవీ కథాంశం ఉండబోతోంది. ఈ సినిమాలో నాగ చైతన్యకి జోడీగా సాయి పల్లవి నటిస్తోంది. ఇప్పటికే శ్రీకాకుళం బ్యాక్ డ్రాప్ లో కీలక సన్నివేశాలని తెరకెక్కించారు. మూవీలో సాయి పల్లవి హీరోయిన్ గా నటిస్తోంది. ఇదిలా ఉంటే ఈ మూవీలో నాగ చైతన్య ఫిషర్ మెన్ గా కనిపించబోతున్నట్లు తెలుస్తోంది. బంగాళాఖాతంలో చేపలవేటకి వెళ్లి పాకిస్థాన్ లో ఆర్మీకి ఖైదీగా చిక్కిన రాజు అనే యువకుడి నిజ జీవిత కథతో ఈ సినిమాని తెరకెక్కిస్తున్నారు. రియల్ లైఫ్ క్యారెక్టర్ కి కాస్తా ఫిక్షనల్ ఎలిమెంట్స్ జోడించి ఈ కథనం చెప్పబోతున్నట్లు తెలుస్తోంది. 'తండేల్' మూవీలో నాగ చైతన్య ఉత్తరాంధ్ర స్లాంగ్ లో మాట్లాడనున్నారు. దీనికోసం మూవీ ప్రీప్రొడక్షన్ స్టేజ్ నుంచి నాగ చైతన్య గ్రౌండ్ లెవల్ కి వెళ్లి మత్స్యకారులతో ఇంటరాక్ట్ అయ్యాడు. ఈ మూవీ షూటింగ్ శరవేగంగా పూర్తి చేసే పనిలో చందూ మొండేటి ఉన్నారు. డిసెంబర్ 20న 'తండేల్' మూవీని రిలీజ్ చేయనున్నట్లు గతంలో ప్రకటించారు. అయితే ఇప్పుడు ఈ రిలీజ్ డేట్ ని వాయిదా వేసే అవకాశం ఉందనే మాట వినిపిస్తోంది. దీనికి కారణం డిసెంబర్ లో 'తండేల్' రిలీజ్ టైంలో ఎక్కువ సినిమాలు పోటీలో ఉండటమే. అందులో గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ గేమ్ చేంజర్ కూడా ఉండొచ్చనే మాట వినిపిస్తోంది. ఇప్పటికే దిల్ రాజు గేమ్ చేంజర్ రిలీజ్ క్రిస్మస్ కి ఉంటుందని కన్ఫర్మ్ చేశారు. దాంతో పాటుగా నితిన్ రాబిన్ హుడ్ మూవీ రిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలో సోలో డేట్ లో రావడం బెటర్ అనే ఆలోచనలో బన్నీ వాస్ ఉన్నారంట. రామ్ చరణ్ కి పోటీగా తండేల్ ని రిలీజ్ చేసే ప్రయత్నం అల్లుఅరవింద్ చేయరని భావిస్తున్నారు. ఒకవేళ డిసెంబర్ కుదరకపోతే జనవరి 25 లేదా 26న రిలీజ్ చేయాలనే ఆలోచనతో బన్నీ వాస్ ఉన్నారంట. రిపబ్లిక్ డే సందర్భంగా మూవీని రిలీజ్ చేస్తే హాలిడే కూడా కలిసొస్తుంది. అలాగే సంక్రాంతి ఫెస్టివల్ మూడ్ నుంచి ఆడియన్స్ బయటకొస్తారు. సంక్రాంతి సినిమాల సందడి తగ్గిపోతుంది. అందుకే రిపబ్లిక్ డే హాలిడేని ఉపయోగించుకొని సోలోగానే తండేల్ సినిమాని రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నారంట. త్వరలో దీనిపై అధికారికంగా కన్ఫర్మేషన్ వచ్చే ఛాన్స్ ఉందని ఇండస్ట్రీ వర్గాలలో వినిపిస్తోంది.

# నేరుగా లేదా..మెయిల్ ద్వారా ఫిర్యాదు చేయాలి

## పూనం కౌర్ ఆరోపణలపై ఫిలిం చాంబర్ స్పదంన



గత రెండు రోజులుగా జానీ మాస్టర్ వివాదం రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ హాట్ టాపిక్‌గా మారింది. టాలీవుడ్ లైంగిక వేధింపుల పరిష్కార ప్యానెల్ విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి జానీ మాస్టర్ మీద ఆరోపణలు రాగానే వివాదం తేలే వరకు అతన్ని డాన్సర్ అసోసియేషన్ అధ్యక్ష పదవి నుంచి తప్పించాలని ఫెడరేషన్‌ను ఆదేశించామని అన్నారు. తాజాగా.. ఫిలిం ఛాంబర్ సెక్రటరీ దామోదర్ ప్రసాద్ మాట్లాడుతూ.. మహిళల భద్రత విషయంలో టాలీవుడ్ మిగతా చిత్ర పరిశ్రమల కంటే ఎంతో ముందుందని, వర్క్ ప్లేస్ లో అమ్మాయిలకు వేధింపులు ఉంటే ఖచ్చితంగా ఎంత పెద్దవారినైనా మేము విచారిస్తాం అన్నారు. పూనమ్ కౌర్ కమిటీలో రిపోర్ట్ చేయకుండా.. సోషల్ మీడియాలో పోస్టులు పెడితే ఉపయోగం లేదని, వచ్చి ఫిర్యాదు చేయాలన్నారు. ఎవరికి ఎంత ఇన్ ఫ్లూయెన్స్ ఉన్నా.. కమిటీ విచారణ మాత్రం న్యాయబద్ధంగా జరుగుతుందన్నారు. ప్రభుత్వ తరపునుంచి గైడ్ లైన్స్ వస్తే కమిటీకి మరింత బలం చేకూరుతుందన్నారు. ఇదిలాఉండగా.. లైంగిక వేధింపులు ఎదుర్కొన్న వారు,ఎదుర్కొంటున్న వారు టీఎఫ్‌సీసీకి ఎనీ టైం ఫిర్యాదు చేయాలని ఒక ప్రకటనలో పేర్కొంది. హైదరాబాద్ తెలుగు ఫిల్మ్ చాంబర్ ఆఫ్ కామర్స్ ఆఫీసు వద్ద ఉదయం 6గంటల నుండి రాత్రి 8 గంటల వరకు కంప్లైంట్ బాక్స్ అందుబాటులో ఉంటుందని పేర్కొంది. తెలుగు ఫిల్మ్ చాంబర్ ఆఫ్ కామర్స్, డి.రామానాయుడు బిల్డింగ్ కాంప్లెక్స్, ఫిల్మ్‌నగర్, జూబ్లీహిల్స్, హైదరాబాద్ – 500096 చిరునామాకు పోస్టుద్వారా అయినా ఫిర్యాదు చేయవచ్చని తెలిపింది. ఫోన్ నంబరు : 98499 72280కు ఫిర్యాదు ఇవ్వొచ్చని విజ్ఞప్తి చేసింది.

# ఆనంద్ దేవరకొండ.. వ్యాటే లైనప్



సక్సెస్ ఫెయిల్యూర్ తో సంబంధం లేకుండా అన్న తరహాలోనే తమ్ముడు ఆనంద్ కూడా డిఫరెంట్ కాన్సెప్ట్ లను సెలెక్ట్ చేసుకుంటున్నాడు. ఇక ప్రస్తుతం అతని లైనప్ చూస్తే భవిష్యత్తు లో మరిన్ని క్రేజీ కథలు రానున్నట్లు తెలుస్తోంది. 'దొరసాని' సినిమాతో ఆనంద్ దేవరకొండ టాలీవుడ్ లోకి అడుగుపెట్టిన విషయం తెలిసిందే. అయితే ఈ సినిమా డిజాస్టర్టాక్ తెచ్చుకుంది. తరువాత 'మిడిల్ క్లాస్ మెలోడీస్' సినిమా OTTలో రాగా మంచి టాక్ అందుకుంది. నెక్స్ట్ వచ్చిన 'పుష్పక విమానం' అనే సినిమా ఏవరేజ్ అయ్యింది. 'హైవే' మూవీ ఫ్లాప్ అయ్యింది. 2022లో వచ్చిన 'బేబీ' మూవీ ఆనంద్ దేవరకొండ కెరియర్ లోనే బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ హిట్ గా నిలిచింది. ఈ సినిమాలో అతని నటనకి విమర్శకుల ప్రశంసలు సైతం లభించాయి. అలాగే బెస్ట్ యాక్టర్ గా సంతోషం అవార్డు వచ్చింది. ఫిల్మ్ ఫేర్ అవార్డుకి నామినేట్ అయ్యాడు. ఆనంద్ దేవరకొండ ఇమేజ్ పెంచడంతో పాటుగా తనకంటూ మార్కెట్ ని బేబీ మూవీ క్రియేట్ చేసింది. ఈ యంగ్ హీరో మెల్లమెల్లగా తన బ్రాండ్ ఇమేజ్ పెంచుకుంటూ వెళ్తున్నాడు. ఈ ఏడాది గం గం గణేశా సినిమాతో ఆనంద్ దేవరకొండ థియేటర్స్ లోకి వచ్చాడు. ఈ సినిమా వర్క్ అవుట్ కాలేదు. అయితే ప్రస్తుతం జూనియర్ రౌడీ స్టార్ చేతిలో ఏకంగా నాలుగు సినిమాల వరకు ఉన్నాయంట. వైష్ణవి చైతన్యతో కలిసి డ్యూయెట్ అనే సినిమా చేస్తున్నాడు. ఈ మూవీ ప్రేమకథతోనే తెరకెక్కుతోంది. దీంతో పాటు మిడిల్ క్లాస్ మెలోడీస్ దర్శకుడు వినోద్ ఆనంతోజు దర్శకత్వంలో మరో సినిమాకి ఒకే చెప్పాడు.అలాగే సితార ఎంటర్టైన్మెంట్స్ లో ఒక సినిమాకి కమిట్ అయ్యాడంట. బేబీ మూవీ ప్రొడ్యూసర్స్ అయిన %ాఖచీ%, సాయి రాజేష్ మాస్ మూవీ మేకర్స్ బ్యానర్ లో మరొక సినిమాకి ఆనంద్ దేవరకొండ సైన్ చేసినట్లు తెలుస్తోంది. ఇవన్నీ కూడా డిఫరెంట్ కథలతోనే ఆనంద్ దేవరకొండ చేస్తున్నాడంట. మరీ ఓవర్ బిల్డప్ కథలు కాకుండా రియాలిటీకి దగ్గరగా ఉండే స్టోరీస్ ని ఎంపిక చేసుకొని మూవీస్ చేస్తున్నాడు. ఇలాంటి కథలతో ప్రేక్షకులకి వేగంగా కనెక్ట్ అయ్యే ఛాన్స్ ఉంటుంది. అలాగే తన మార్కెట్ ఎంత ఉందో చూసుకొని ఆ స్థాయిలో కథలని మాత్రమే సెలక్ట్ చేసుకుంటున్నాడు. ఈ నేపథ్యంలోనే ఆనంద్ దేవరకొండ స్టోరీ సెలక్షన్స్ చాలా డిఫరెంట్ గా ఉంటుందనే మాట ఇండస్ట్రీ వర్గాలలో వినిపిస్తోంది.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613